గౌరవ సంపాదకులు
రెవ. డా॥ వి. నాగేశ్వరరావు

ప్రచురణ
ఐనోను ప్రార్థనా మందిరము

వార్షిక విరాళం : రూ. 200/-
విడి ప్రతి : రూ.35/-

# సిలువ నీడ

క్రైస్తవ ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక

జులై-ఆగష్టు 2022

## భూమియు... దాని నివాసులును యెహోవావే

కీర్తనలు 24:1





# సంపాదకీయం

## విధేయత

చాలా సార్లు చిన్న విషయాలని అనుకునేవే పెద్దవిగా అయిపోతాయి. సంవత్సరం పొడుగునా చదివాము కదా ఎందుకు పరీక్ష మూడు గంటలే అంటే, నీ సత్తా ఏంటో నువ్వు ఎలా చదివావో అది నీకు నీ బుర్రలోకి ఎంత ఎక్కిందో తెలియాలంటే ఈ మూడు గంటలే, ఎందుకు చెట్టు పెట్టాలి. అది అనవసరమని దేవునికి తెలిసినప్పుడు, అని ప్రశ్నించేవారు లేకపోలేదు. పై అధికారిని ప్రశ్నించేంత ధైర్యమే ఉండదు, చాలా మందికి దేవుని ప్రశ్నించగలమా అయినా ఆయన వద్ద జవాబు ఉన్నది. నీ విధేయత ఏది, విధేయతే ప్రతి దానికి మూలం అని అర్థమవుతే చాలా. విధేయత లేక ఒక తేజోనక్షత్రము రాలిపోయాడు. విధేయత లేక పాపము లోకములోనికి వచ్చింది. విధేయత అంటే నిన్ను నీవు దేవునిలో దేవుని రూపముగా మారిపోడమే. విధేయతే పాప విడుదలకు మూలము. అందుకే తండ్రి విధేయుడుగా యేసు ప్రభువులవారు సిలువలో మరణించి అవిధేయత వలన లోకములోనికి వచ్చిన పాపము తీసివేసి మరణమును తొలగించి, జీవమును ప్రసాదించగలిగినారు. అందరూ క్రైస్తవులే కాని విధేయత గలవారు ఎంతమంది. అట్టి విధేయత ఉంటే ఒక్కరునూ లేరు, అందరూ త్రోవ తప్పి పూర్తిగా పాపములో ఉన్నారు అని ఎందుకు వ్రాసిఉంది. విధేయతవలనే సమస్త ఆశీర్వాదము.

గౌరవ సంపాదకులు
రెవ. డా॥ వి. నాగేశ్వరరావు
ఏనోను ప్రార్థనా మందిరము

సంపుటి -6 సంచిక-4

జులై-ఆగస్ట్ 2022

గౌరవ సంపాదకులు

రెవ. డా॥ వేజండ్ల నాగేశ్వరరావు

సంపాదకులు

సహో. నత్తల శశిభూషణరావు

ప్రచురణ

ఏనోను చర్చి, హైదరాబాద్

వార్షిక చందా - రూ. 200/-

**Printed and Published by**
Bro V.Vijaya Sudhaker
on behalf of Aenon Church,
Hyderabad , Plot no.469 ,
Dr YSR Enclave Colony,
Neknampur, Puppalguda,
Rajendra Nagar (Md), R.R. Dist.
Hyderabad - 500 089. T.S.

You can send your subscriptions donations to this account
Truevine Ministries
Indianoverseas Bank, Srinagar Colony,
AC. No. 189001000001433
IFSC Code : IOBA0001890

"సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి" మార్కు 16 : 15



# సిలువ నీడ

క్రైస్తవ ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక



ఆశానిగ్రహము 2
-రెవ.పి. డానియేల్

పాపఫలితములు 7
- డా॥ వి. రాజు

యేసుప్రభువు అంజూరపు చెట్టును ఎందుకు శపించెను? 10
సహో. సువర్ణ రాజు

తండ్రిప్రేమించిన తనయుడు 15
-పాస్టర్. ప్రభాకర్

దేవునితో ఐక్యత 19
-పాస్టర్ పి. ఐజక్

శతాధిపతి 23
-సహో. వి. వి.చందర్


బైబిల్ క్విజ్ 28
-సహోదరి మమత, సహోదరుడు గౌతమ్

**Disclaimer**

Siluva Needa may not agree in part or in full , with the views expressed by the writers.

సిలువ నీడ పత్రిక Online లో చదువుటకు ఇప్పుడు మన website: www.aenonchurch.org లో login అవ్వండి

All the readers, you can write to us of how you are spiritually benefitted by the messages published. We would like to mention that in the next edition. You can also send your prayer requests, witnesses to the church address. We thank our loving LORD and all the writers and supporting staff in helping us.



-రెవ.పి. డానియేల్

# ఆశానిగ్రహము

ఆత్మఫలములో దాచబడిన ఆఖరి ఫలము ఆశానిగ్రహమును గూర్చి ఈ సిలువ నీడ అధ్యాత్మిక పత్రికలో ధ్యానము చేయడానికి పరిశుద్ధాత్మ దేవుడు ఇచ్చిన ప్రేరేపణను బట్టి సర్వశక్తిమంతుడైన యేసయ్యకే సమస్త మహిమ కలుగునుగాక. గత దినాల్లో ఎనిమిది శ్రేష్టమైన అంశములను గూర్చి వాక్యపు వెలుగులో సవిస్తారంగా ధ్యానించడానికి ప్రభువు సహాయము చేసారు. ఇప్పుడు 9వ ఫలమైన ఆశానిగ్రహము. అనే అంశమును గూర్చి ప్రార్థనాసిద్ధపాటుతో తెలుసుకుందామా? అశానిగ్రహానికి వ్యతిరేకమైనది ఏమిటి? దురాశ గదా? ఈ దుర్గుణముతో నిండిన దురాశ దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయులను అరణ్యమార్గములో హతమార్చినట్లు వాగ్దాన దేశమైన పాలు తేనెలు ప్రవహించే మంచి దేశమునకు చేరకుండ చేసింది దేవునిపై దైవ సేవకునిపై తిరుగుబాటు చేయించింది. ఈ దౌర్భాగ్యపు దురాశేగదా. అందుకే సర్వసృష్టికర్తయైన యెహోవా దేవుడు ఈ ప్రజలను గూర్చి చాలా అవమానకరమైన సాక్ష్యములు చెప్పినట్టు పరిశుద్ధగ్రంథములో చూస్తాము. ఇప్పుడే గ్రంథం తెరవండి. సంఖ్యా.కా. 14:22లో నేను ఐగుప్తులోను అరణ్యములోను చేసిన సూచక క్రియలను నా మహిమను చూచిన ఈ మనుష్యులందరు ఈ పదిమారులు నా మాట వినక నన్ను పరిశోధించిరి అని చదువుచున్నాము. పదిసార్లు అన్నప్పుడు ఎక్కడెక్కడ, ఎప్పుడెప్పుడు అన్నది ఖచ్చితముగా మనము తెలిసికొనవలసిందే. ఎందుకని దీర్ఘశాంతుడైన దేవుడు సర్వశక్తిమంతుడైన దేవుడే సంఖ్యా.కా. 14:11లో యెహోవా ఏన్నాళ్లవరకు ఈ ప్రజలు నన్ను అలక్ష్యం చేయుదురు? ఎన్నాళ్లవరకు నేను వారి మధ్య చేసిన సూచక క్రియలన్నిటిని చూచి నమ్మకయుందురు? సర్వసృష్టికర్తనోటే ఎన్నాళ్ళు, ఎన్నాళ్లు అని వీరు విసిగించడానికి కారణము ఏమిటి? వారికి అశానిగ్రహబుద్ధి దేవుని యందు భయభక్తులుగల ప్రవర్తన లేకపోవడమే దురాశపరులుగా దేవున్ని 10సార్లు దు:ఖపెట్టినట్టు వీరిని గూర్చి స్వయముగా యెహోవా దేవుడు ఇచ్చిన బాధకరమైన సాక్ష్యము. మొదటిసారి నిర్గమ.కా. 14లో ఐగుప్తులో సమాధులు లేవని ఈ అరణ్యములో చచ్చుటకు మమ్ములను రప్పించావా. ఇలాగ ఎందుకు మాకు చేస్తావు, మా జోలికి రావద్దు, మా జీవితాంతం వరకు బానిసలముగా ఉంటాము. అని ఎంత దుర్మార్గంగా దేవుని మహిమకు అవమానముగా మాట్లాడుచున్నారు. విన్నారు గదా వీరిని గత 400 సంవత్సరాల్లో బానిసలుగా బాధల పాలుచేసిన ఐగుప్తు ప్రజలనే మెచ్చుకుంటారు తప్ప. విడిపించి నడిపిస్తున్న దేవున్ని ఇంతగా దూషించడానికి కారణం దురాశ. ప్రియులారా మనము కూడ ఎన్నోమార్లు తన అదృశ్యహస్తములతో కృపచూపించి సంవత్సర ము మొదలుకొని సంవత్సరాంతం వరకు 52 వారాలు365 దినాలు భద్రముగా కాపాడుతూ

సంవత్సరం వెంబడి సంవత్సరములోనికి నడిపించి ఏన్నెన్నో శ్రమలనుండి ఇంతవరకు కాపాడిన, కాపాడుతున్న కనికరసంపన్నుడైన దేవునిపట్ల మన భయభక్తులు ఎలాగున్నయో ఒకసారి మనలను మనమే పరీక్షించుకుందామా? ఎన్ని ఆరాధన ప్రార్ధన సమయాలను దేవుని సహవాసమునకు వెళ్ళకుండా మానివేశారు. గుర్తుందా దేవుని కంటే దేన్ని ఎక్కువగా ప్రేమిస్తారో అదే దురాశ అని గుర్తించి ఇకనైనా భయభక్తులుతో దైవసహవాసములో కుటుంబంతో కలసి ఐక్యతతో ముందుకు సాగిపోండి. అటంకాల నన్నిటిని ఆశీర్వాదములుగా యేసయ్య మార్చగలసర్వశక్తిమంతుడు ఆయన నిశ్చయంగా మిమ్మును మీ కుటుంబమంతటిని బహుగా దీవిస్తాడు. సాగిపోండి అనే మాట ఆగిపోయిన ఇశ్రాయేలు ప్రజలకు ఆనాడు ఎఱ్ఱసముద్రము దగ్గర చెప్పినట్లే ఈ రోజు మనకి చెప్పుచున్నాడు. హల్లేలూయా 2వ సారి ఇశ్రాయేలు దేవునిపై తిరుగుబాటు. నిర్గమ.కా. 15:24లో ప్రజలు వేమేమి త్రాగుదుమని మోషే మీద సణుగుకొనుటకు కారణము దురాశ గదా. వీరికి దేవుని పట్ల గాని దేవకుమారులైన మోషే, అహరోనుల పట్ల ఎలాంటి నమ్మకము లేనందువలనే దాహం తీరినంత మంచినీరు దొరకలేదు. ఎఱ్ఱసముద్రము యొక్క ఐగుప్తు శత్రువులయొక్క భయమునుండి విడిపించి నడిపించిన ఆ గొప్ప అద్భుత కార్యాన్ని వెంటనే మర్చిపోయిన దురాశపరులని వీరిని గూర్చి కీర్తన కారుడు 106:13లో అయినను వారు ఆయన కార్యములను వెంటనే మరచిపోయిరి అని బాధతో, ఈ దురాశ పరులైన ఇశ్రాయేలు ప్రజలను గూర్చి వ్రాసాడు. మనము కూడ ఈ లోకమనే అరణ్యములో పరదేశులముగా ప్రభువు యొక్క పరలోక పిలుపు వచ్చినంతవరకు నమ్మకముగా మారా అనే చేదైన దుఃఖం కల్గించే కష్టనష్టములు అన్ని ఎప్పుడు ఎదురైనా సరే అశానిగ్రహముతో శ్రమయందు ఓర్పు కల్గి ప్రార్ధనలో పట్టుదలకలిగి శుభప్రదమైన నిరీక్షణతో నా దేవుడు ఈ మారాలాంటి మూర్ఖుడైన భర్తను మంచి విశ్వాసిగా మార్చుటకు సమర్ధుడు. అలాగే నా భార్య బిడ్డలను కూడ మంచి వారుగా మార్చుటకు సమర్ధుడని ఎవరు నమ్మగలరో తెలుసా. దేవుని శ్రేష్టమైన వాగ్దానముల పట్ల ఆశకలిగినవారు మాత్రమేనని కీర్తనలు 107లో వ్రాయబడిఉంది. కాబట్టి దురాశను విడిచి దేవుని యొక్క ఇంద్రియనిగ్రహశక్తిని సంపాదించుకొనుటకు సిద్ధపడదాము. నిగ్రహశక్తి అంటే దేవుని చిత్తము కానిదాని కోసం ఆశించను. ఉదా: యోబు గ్రంథంలో యోబుగారి యొక్క నిగ్రహ మనస్థత్వమును చూడగలము. చూడండి యోబు 31-1-2 వచనములో నేను నా కన్నులతో నిబంధన చేసికొంటిని. ఏమని వయస్సులో ఉన్న అందమైన యౌవ్వన కన్యలను మోహపు చూపులు చూడను. నా నోటితో కోపిష్టి, పాపిష్టి, ప్రేలాపనలు చేయను. చెడు స్నేహాలు దుష్టస్నేహితులతో తిరగను. నా జీవితాంతం వరకు నమ్మకముగా దేవున్ని వెంబడించెదను అని ఒక నిర్ధిష్టమైన తీర్మానంతో దినదినము మన ప్రవర్తనంతటిలో నమ్మకముగా జీవించడమే నిగ్రహశక్తి అని గ్రహించాలి. అందుకే తిమోతికి వ్రాసిన రెండవ పత్రిక 1:7లో ఏముందో చదువుదాం. దేవుడు మనకు శక్తియు, ప్రేమయు,

ఇంద్రియ నిగ్రహం గల ఆత్మనే ఇచ్చెను. అంటే దీని అర్ధమేమిటో గ్రహించారా? మనము దురాశపరులము కాకుండ పరిశుద్ధమైన చూపులు వినికిడి మాటలు, చేతలు నడతలు మన పంచేంద్రియములను పాపమునకు అప్పగించకుండ నిగ్రహశక్తినిచ్చె ఆత్మ అదే నండి మృతుల్లో నుండి యేసుని లేపిన ఆత్మ పరిశుద్ధాత్మ శక్తిని ప్రార్థన వాక్యం కీర్తన ద్వారా సంపాదించిన వారు దురాశ దుష్టాత్మకు దూరముగా ఉండగలరు. దేవునికి స్తోత్రం కలుగునుగాక. వీరు నవఫలములలో చివరి ఫలమైన అశానిగ్రహము అనే ఫలముతో దేవున్ని మహిమపరుస్తారు.

అన్యుల దేశమైన ఐగుప్తులో యోసేపు ఇదే పని చేసాడు. దేవునికి గొప్ప ఘనత తీసుకొచ్చాడు. తద్వారా గొప్పగా అన్ని విషయాలలో దీవించ బడినట్లు వాక్యములో చూద్దాం. ఆది.కా. 37:12లో అప్పుడామె అతని వస్త్రములు పట్టుకొని తనతో శయనింపుమని చెప్పగా అతడు తన వస్త్రమును తన చేతిలో విడిచిపెట్టి తప్పించుకొని బయటకి పారిపోయెను అని గొప్ప నిగ్రహశక్తితో కూడిన పోరాట జీవితం యౌవ్వనస్థుడైన యోసేపులో చూస్తున్నాము. ఇలాంటి స్త్రీ పురుషుల కోసమే దేవుని కనుదృష్టి కనిపెడుతుంది అని 2 దిన.వృ. 16:9లో వ్రాయబడిన మాట దేవుని బలమైన సాక్ష్యం. ఇలాంటి గొప్పసాక్ష్యం సంపాదించుటకు ప్రతి ఒక్కక్రైస్తవ స్త్రీ పురుషులు ప్రయాసపడినప్పుడే వారు యోసేపు వలె అన్ని విదాలుగా బహుగ ఫలిస్తారు. నిశ్చయముగా యోసేపును జారత్వంనకు రమ్మని మాటి మాటికి శోధించినప్పటికి తన మనస్సాక్షిని ఎంత గొప్పగా కాపాడుకున్నాడో, క్రైస్తవలోకమునకు బాగా తెలుసు. మరి ప్రియులారా ఈ అద్భుత మాటలు చదువుచున్న నీవు ఏ రీతిగా నిన్ను నీవే మహా పరిశుద్ధుడైన దేవునికి యోసేపను యవ్వనస్థునివలె మహిమ పరుస్తున్నామా? లేక నిగ్రహశక్తి కోల్పోయి అవమానపరుస్తూ ఇంక యేసయ్య గాయాలు రేపుచున్నామా? ఆలోచించండి. యోసేపువలె జారత్వమునకు దూరముగా పారిపోవుడి అని 1 కొరింథీ1:18లో పరిశుద్ధాత్మ దేవుడు బహు సూటిగా హెచ్చరిస్తున్నందుకు దేవునికే సమస్త మహిమకలుగును గాక. దావీదు భక్తుడు ఎంత గొప్ప స్తుతి ఆరాధన ప్రార్ధనపరుడైనప్పటికి ఈ ఘోరమైన జారత్వవ్యభిచార పాపములో పడి శాపం పొందునట్లు వాక్యంలో చదువుచున్నాము. గలతీ పత్రికలో వ్రాయబడిన నవ ఫలాల్లో ఈ ఆఖరి ఫలమైన అశానిగ్రహమనే శ్రేష్టమైన ఫలం ఫలించినప్పుడే మిగతా ఎనిమిది ఫలాలైన ప్రేమ, సంతోషం, సమాధానం, దీర్ఘశాంతం, దయాళత్వం, మంచితనము, విశ్వాసం, సాత్వికం అనే విలువైన ఆశీర్వాదములను పొందుకుంటాం అనడానికి ఏమాత్రం నేను గాని చదువుచున్న మీరు గాని సందేహించవలసిన పనిలేదు. అందుకేనేమో ఈ ఆశానిగ్రహం అనే గొప్ప ఫలాన్ని పరిశుద్ధాత్మ దేవుడు వెనకలైనులో పెట్టాడు. అని మనకిప్పుడు అర్ధమైంది. హల్లేలూయా దేవునికి మహిమ కలుగునుగాక.

ఉదాహరణ : ప్రేమను గూర్చి ఆలోచించండి అశానిగ్రహం లేకపోతే దురాభిమానపాప ప్రేమలో పడిపోతాం. ఇది శరీరకార్యంలోనికి వెళ్ళిపోతుంది. యోసేపుది పరిశుద్ధ దేవుని

ప్రేమగనుకనే పాపం నుండి పారిపోయాడు. తరువాత సంతోషం, సమాధానం, అశానిగ్రహశక్తి లేకపోతే ఈ రెండు ఆశీర్వాదములు కోల్పోతాము. సంతోషానికి బదులు దు:ఖం సమాదానమునకు బదులు ఎప్పుడు అశాంతే మిగులుతుంది. పేర్లు అయితే బాగానే ఉంటాయి. ప్రేమవతి, ప్రేమయ్య, సంతోషమ్మ, సమాధానకుమారీ అని వీరి జీవితాల్లో ఎప్పుడు అశాంతి, అందోళనలే మిగిలిపోవడం ఇప్పటికి ఎంతో మందిని ఎరుగుదును. సింహబలుడైన ఇశ్రాయేలు దేశానికే దీపంలాంటి వాడు దావీదు. ఇశ్రాయేలు ప్రజల ద్వార మంచి సాక్ష్యాన్ని సంపాదించిన దావీదు రాజు నేను కోరుకున్న వాడితడే నా హృదయానుసారుడని సాక్ష్యాత్తు దేవాది దేవుని నుండియె గొప్ప సాక్ష్యం సంపాదించిన అంత గొప్ప దావీదు రాజు కూడా. అశానిగ్రహమనే ఫలాన్ని పోగొట్టుకున్నందువలన మొదటి ఎనిమిది గుణములనులను కోల్పోయాడు కాబట్టి శాపాన్ని తెచ్చుకొని సృష్టికర్త యొక్క ఉగ్రతను భరించి ఏడ్చాడు. చాలా కాలం దు:ఖంతోనే బ్రతకవలసి వచ్చింది. సింహం ఎలుగుబంటిని గొల్యాతు అనే ఇంచుమించు 11 అడుగుల ఎత్తుగల వ్యక్తిని ఎదుర్కొన బెదరలేదు కదా. అష్టఐశ్వర్యములు భోగభాగ్యములు ద్రాక్ష, యాపిల్, అంజూర, ఒలీవ, ఖర్జూరా తోటలు ఎన్నో ఉన్నపటికి లక్షలమణుగుల బంగారం, వెండి అయితే కోట్లమణుగులు ఆస్తులు అంతస్తులు బహు సమృద్ధిగా కలిగి ఉన్నప్పటికి మనశ్శాంతి ఉందా లేదు గదా కారణం అశానిగ్రహం అనే ఫలము లేనందువలన తన ఇంటిలో తనకు తన బిడ్డలకు గొడవలు, యుద్ధాలు, ఇశ్రాయేలు ప్రజల్లో పార్టీలు, అనైక్యత, ఎన్నెన్నోగాడంధకారపు లోయలాంటి కష్టాలు తెచ్చుకున్నట్లు మనకు తెలుసు. అందుకే అనుభవించి పశ్చాతాపంతో వ్రాస్తున్నాడు. ఏమని భయభక్తులతో వ్రాస్తున్నాడో చదవండి దయచేసి. కీర్తన 4:4లో భయము నొంది పాపము చేయకుడి. పడకల మీద ఉన్నప్పటికి వాక్యాన్నే గుర్తుచేసుకొండి అని ఎందుకు చెబుతున్నాడండి. తన పడకపాడుచేసుకున్నాడు కాబట్టి, మరొక కీర్తనలో దురాభిమాన పాపంలో పడకుండా నను ఆపుము. వాటిని నన్ను ఏలనియ్యకుము అప్పుడు అధిక ద్రోహం చేయకుండ నిందారహితు డగుదును అని గొప్ప పశ్చాత్తాపసాక్ష్యాన్ని తెలియపర్చడానికి కారణం ఏమిటి? తన మనస్సుని ఆధీనములోలేని బలహీనుడుగా జీవించినందున పరిశుద్ధాత్మను రక్షణా నందమును ఉత్సాహసంతోషమును పోగొట్టు కొని పేరుకు మాత్రమే జీవిస్తున్నావు గాని నీవు మృతుడవే అన్న వాక్యనేరవేర్పులోనికి దిగజారి పోయిన వ్యక్తిగా కనిపిస్తున్నాడు. దావీదు ఇలా వాక్యం చదువుచున్న మీరు ఏ స్థితిలో ఉన్నారో ఇప్పుడే కన్నీటితో మోకరించి ప్రార్థించండి. ప్రతి అవిధేయత అపవిత్రత నుండి ప్రభువు విడిపించి సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులనుగా చేయులాగున పరిశుద్ధాత్మ దేవుడు మన జీవితాంతం సహాయం చేసి ఆదరించును గాక. తరువాత 3వ సారి అరణ్యయాత్రలో ఇశ్రాయేలీయుల తిరుగుబాటును గూర్చి నిర్గమ.కా. 16:3లో మాంసం కోసం దేవునిపై దైవసేవకులపై సణిగి శాపం తెచ్చుకున్నారు. దీనికి కారణం అశానిగ్రహమనే మనస్సు లేక పోవడమేనని గ్రహిస్తున్నాము. తిండి మనకు

అవసరమని దేవునికి బాగా తెలుసు. మన గురించి మన పిల్లల భవిష్యత్తును గూర్చి మనకంటే మన దేవునికి బాగా తెలుసు అని మనము గ్రహించాలి. గత రెండు పర్యాయములు ఎఱ్ఱసముద్రం దగ్గర మారా జలముల దగ్గర దేవుడు ఎ లాంటి ఆశ్చర్య క్రియలు జరిగించారో ఆ ప్రజలకు తెలిసి కూడ దేవుని మహిమను అవమానపరుస్తున్నారు. ఇప్పుడు ఈ మూడవ సారి కూడా తిరుగుబాటు చేయుచున్నారు. ఈ సర్వసమాజమును ఆకలి చేత చంపుటకు ఈ అరణ్యంలోనికి మమ్మును ఐగుప్తు నుండి ఎందుకు తీసికొని వచ్చారు అని తిరుగుబాటు చేస్తున్నారు. ఇది వారి దుర్మార్గప్రవర్తనకు గుర్తుగా నిలిచినది. అందుకే దేవుడు ఈ పదిమార్లు నాపై తిరుగుబాటు చేసిరి. ఎన్నాళ్ళు వీరిని సహిస్తానని సహనపరుడైన దేవుడే కోపించినట్టు చదువుచున్నాము. మనము కూడా ఎన్నో ఆపదలనుండి, వ్యాధుల నుండి, ఆర్థిక ఇబ్బందుల నుండి అవమానకరమైన పరిస్థితుల నుండి విడిపించి రక్షించి పోషించినప్పటికి కూడా ప్రభువు చేసిన ప్రతి మేళ్లనన్నిటిని మర్చిపోయిన వారమై ఆయనకు ఇవ్వవలసిన విలువైన సమయాన్ని విలువైన కానుకను దొంగిలిస్తూ నామకార్థంగా జీవించడానికి అలవాటైపోయి నావా? జాగ్రత్త ఒకప్పుడు నీవు నమ్మకంగా దేవుని వెంబడించాం. వేకువనే లేచి మొదటి సమయము స్తుతిప్రార్థనతో వాక్య ధ్యానంతో గడిపేమీరు ఆశీర్వాదములు ఎక్కువైన కొలది అధిక పాపము చేస్తున్నారు. దొంగలుగా దేవునికివ్వవలసినవి దొంగిలిస్తున్నారా? ఉన్న ఆశీర్వాదములు పోకముందే జాగ్రత పడండి. దురాశతో ఇశ్రాయేలీయులవలె సంహారకునకు అప్పగింపబడకుండునట్లుగా తీర్మానములోనికి రండి. కుటుంబమంతా కలసి ఆస్తుల అంతస్తులను బట్టి గర్వించక దీన మనస్సుతో ప్రభువుకు లోబడండి. ఇశ్రాయేలీయులకు దేవుడు మాంసాహారమును, మన్నా అనే రుచికరమైన ఆహారమును సమృద్ధిగా ఇచ్చినప్పటికి ఇచ్చిన యెహోవా దేవునికి స్తుతి చెల్లించలేదు. తిండి వ్యామోహంలో పడి ఇచ్చిన దేవున్ని మర్చిపోయిన దురాశ పరులుగా మారిపోయినందున దేవుని ఉగ్రత వారి మీదకి ఏ రీతిగా వచ్చిందో చదవండి. సంఖ్యాకా. 11:33లో ఆ మాంసం ఇంకా వారి పండ్ల సందున నుండ గానే ఆ దినములు కాకమునుపే యెహోవా కోపము జనులు మీద రగులుకొనెను. యెహోవా తెగులు చేత వారిని బహుగా బాధించెను. అందువలన చాలా మంది సమాధిపాలైరి. ఎంత విచారకరమైన పరిస్థితిని తెచ్చుకున్నారు. అందుకే 1 కొరింథీ 10:5లో అయితే వారిలో ఎక్కువ మంది దేవుని కిష్టులుగా ఉండకపోయిరి గనుక అరణ్యములో సంహరింపబడిరి అని చదువుచున్నాము. గనుక ఇప్పుడే ఈ వాక్యం వింటూ చదువుచు, ఈ అంత్యదినాల్లో మనమందరం వాక్యమునకు భయపడుతూ లోబడుతూ, విరిగి నలిగిన హృయంతో అశానిగ్రహం అనే గొప్ప ఆత్మఫలం సంపాదించుకొనుటకు సిద్ధపడదామా. దురాశ గుణములను చంపి ఈ లోకములో ప్రభువు మనలను జీవింపచేసిన కాలమంతటిలో జీవితాంతము వరకు ఆత్మఫలంతో ఆరాధిస్తూ సాగిపోవుటకు ఆత్మల ప్రధాన కాపరియైన యేసు యొక్క ఆత్మతో మనలను సంపూర్ణంగా నింపునుగాక ఆమేన్.



- డా॥ వి. రాజు

# పాపఫలితములు

పాపము మనుష్యులను దేవుని నుండి వేరుచేయును, దూరపరచును.

ఆది స్త్రీ పురుషులు పాపము చేసినందుకు దేవుని సముఖమునుండి ఏదెను తోటనుండి గెంటివేయబడిరి. పాపము యొక్క ఫలితములను గూర్చి మాట్లాడుచు యెషయా ప్రవక్తయిట్లు చెప్పెను. "రక్షింపనేరకయుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు. విననేరకయుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు. మీ దోషములను మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగు పరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు" యెషయా 59:1-2.

పాపము చేసిన యెడల దేవుని కోపము రగులుకొనును : దేవుడైన యెహోవా పాపము చేసిన ఇశ్రాయేలీయులను గూర్చి ఇట్లనెను. "ఈ జనులు లేచి ఎవరి దేశమున తాము చేరి వారి నడుమ నుందురో ఆ జనుల మధ్యను వ్యభిచారులై అన్యుల దేవతల వెంట వెళ్లి నన్ను విడిచి, నేను వారితో చేసిన నిబంధనను మీరుదురు. కావున నా కోపము ఆ దినమున వారి మీద రగులు కొనెను. నేను వారిని విడిచి వారికి విరోధినగుదును. వారు క్షీణించి పోవుదురు. విస్తారమైన కీడులు ఆపదలు వారికి ప్రాప్తించును. ఆ దినమున వారు మన దేవుడు మనమధ్య నుండక పోయినందున గదా. యీ కీడులు మనకు సంప్రాప్తించెననుకొందురు". ద్వితియోప. 31:16-17 దుర్నీతి చేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనత మీదను, దుర్నీతి మీదను దేవుని కోపము పరలోకము నుండి బయలు పరచబడుచున్నదని పౌలు ప్రకటించెను. రోమా 1:18 పాపులతో ప్రభువు మీరెక్కడివారో మిమ్మును ఎరుగనని మీతో చెప్పుచున్నాను; అక్రమము చేయు మీరందరు నా యొద్దనుండి తొలగిపొండని చెప్పెను. అబ్రహాము, ఇస్సాకు యాకోబులను సకల ప్రవక్తలును దేవుని రాజ్యములో ఉండుటయు మీరు వెలుపలికి త్రోయబడుటయు, మీరు చూచునప్పుడు మీరు ఏడ్చుచు పండ్లుకొరుకుదురు" అని చెప్పెను లూకా 13:27-28.

పాపము విషయములలో దేవుడు ఆగ్రహించి, అసహ్యించుకొనును.

ఇశ్రాయేలీయులను గూర్చి ఆసాపు ఇట్లనెను. వారు ఉన్నత స్థలములను కట్టి ఆయనకు కోపము పుట్టించిరి. విగ్రహములను పెట్టుకొని ఆయనకు రోషము కలుగజేసిరి. దేవుడు దీనిని చూచి ఆగ్రహించి ఇశ్రాయేలునందు బహుగా అసహ్యించుకొనెను. కీర్తన 78:58-59

పాపము దేవునితో విరోధము తెచ్చును

పాపమనగా శరీరానుసారముగా జీవించుట శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది. అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు. ఏ మాత్రమును లోబడనేరదు. రోమా 8:7 మనుష్యుని పాపము దేవునికి దు:ఖము

కలుగజేయును. నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు చెడ్డదనియు యెహోవాచూచి తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను. అప్పుడు యెహోవా నేను సృజించిన నరులను నరులతో కూడ జంతువులను పురుగులను ఆకాశ పక్ష్యాదులను భూమిమీద నుండకుండ తుడిచివేయుదును; ఏలయనగా నేను వారిని సృష్టించినందుకు సంతానము నొందియున్నాననెను. ఆది. 6:5-7. దేవుడు జల ప్రళయము తెప్పించి నీతిమంతుడైన నోవాహు కుటుంబమును నోవాహు ఓడలో ప్రవేశించిన పశుపక్ష్యాదులను తప్ప మిగిలిన లోకమంతటిని నాశనము చేసెను.

పాపము చేయు ప్రతివాడును దేవునికి హేయుడు. ద్వితియోప. 25:15-16

దేవుడు దుష్టత్వమును చూచి ఆనందించు వాడుకాడు. చెడుతనమునకు ఆయన యొద్ద చోటు లేదు. డాంబికులు ఆయన సన్నిధిన నిలువలేరు. పాపము చేయువారందరు ఆయనకసహ్యులు. అబద్ధమాడువారిని ఆయన నశింపజేయును.

కపటము చూపి నరహత్య జరిగించువారు ఆయనకు అసహ్యులు. కీర్తన 5:4-6 యెహోవాకు అసహ్యములైనవి ఆరు గలవు. ఏడును ఆయనకు హేయములు అవేవవనగా అహంకారదృష్టియు, కల్లలాడు నాలుకయు నిరపరాధులను చంపు చేతులును, దుర్భోధనలు యోచించు హృదయమును, కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తుపాదములను, లేని వాటిని పలుకు అబద్ధ సాక్ష్యము, అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును. సామెతలు 6:16-19.

దేవుని ఆజ్ఞలకు లోబడని యెడల, ఆయన ఆజ్ఞాపించినట్లు చేయనియెడల వారు యెహోవా దృష్టికి పాపము చేసిన వారగుదురని, పాపము వారిని పట్టుకొనునని లేక వారు పాప ఫలము పొందుదురని మోషే ఇశ్రాయేలీయులతో చెప్పెను. సంఖ్యా. 32:23 పాపము అవమానమును తెచ్చును, వర్ధిల్లకుండచేయును. సామెతలు 14:34, 28:13 పాపము మనుష్యులను బలహీనులుగా చేయును. 1 కొరింథీ 3:1-3. పాపము దాస్యములోనికి నడిపించును. చెరపట్టి లోబరచుకొనును. రోమా 7:23-25. పాపము చేయు ప్రతివాడును పాపమునకు దాసుడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని యేసు పలికెను. యోహాను 8:34. పాపము మరణమును తెచ్చును. రోమా 6:23. పాపము నిత్యదండనను తెచ్చును. 2 థెస్స 1:7-9. ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను. రోమా 5:12. అయితే పాపము చేయువాడే మరణమునొందును. తండ్రియొక్క దోష శిక్షను కుమారుడు మోయుట లేదని కుమారుని దోష శిక్షను తండ్రిమోయడు. నీతిపరుని నీతి ఆ నీతిమంతునికే చెందును. దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును. యెహెజ్కేలు 18:20. ఎవడు చేసిన పాపమునకు శిక్షవాడే పొందును. ఒకడు చేసిన పాపమునకు శిక్ష వేరొకనికి కలుగదు.

పాపము సులువుగా చిక్కులు పెట్టును. హెబ్రీ 12:1-2. పాపము ప్రలోభపెట్టును, ప్రతి వాడు తన స్వకీయ దురాశల చేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా పాపము పరిపక్వమై మరణమును కనును. యాకోబు 1:14-15. పాపము హృదయమును కఠినము చేయును. నేడు మీరాయన శబ్ధము వినిన యెడల కోపము పుట్టించినప్పటివలె మీ హృదయములను కఠినపరచుకొనకుడని ఆయన చెప్పెను. గనుక పాపమువలన కలుగు భ్రమ చేత ఎవడును కఠిన పరచబడుకుండునట్లు నేడు అనుబడు సమయముండగానే ప్రతిదినము ఒకనికొకడు బుద్ది చెప్పుకొనుడని హెబ్రీగ్రంథకర్త వ్రాసెను. హెబ్రీ 3:13.

పాపము స్వల్పకాలము సంతోషము కలిగించును. హెబ్రీ 11:24-25. మోషే జీవితములో దేవుని పిలుపునకు ముందు గొప్ప ధనము అనేక పాపభోగములు ఉండెను. పాపము దు:ఖము తెచ్చును. సంతాపము కలిగించును. తప్పిపోయిన కుమారుడు తండ్రి ఆస్తి తీసికొనిపోయి దుర్వ్యాపారము చేసి, వ్యసనములలో పాడుచేసి, దేశములో గొప్ప కరువురాగా పందులు మేపుచు, పందులు తిను పొట్టుతో కడుపు నింపుకొన ఆశపడెను. అతనికి బుద్ది వచ్చినపుడు అతని ముందటి జీవితము జ్ఞాపకము చేసికొని సంతాపపడి తన పాపమును ఒప్పుకొనెను. నా తండ్రి యొద్ద ఎంతోమంది కూలివాండ్రకు అన్నము సమృద్ధిగా ఉన్నది. నేనైతే ఇక్కడ ఆకలికి చచ్చిపోవుచున్నాను, నేను లేచి నా తండ్రి యొద్దకు వెళ్లి తండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను, నీ యెదుటను పాపము చేసితిని. ఇక మీదట నీ కుమారుడనని అనిపించు కొనుటకు యోగ్యుడును కాను. నన్ను నీ కూలివానిలో ఒకనిగా పెట్టుకొనుమని అతనితో చెప్పుదుననుకొని, లేచి తండ్రి యొద్దకు వచ్చెను. లూకా 15:17-19.

పాపము నిరాశ నిస్పృహలను కలిగించును. తమ్ముడైన హేబెలును చంపి నరహత్యపాపము చేసిన కయీను దేవుని శాపము పొంది నా దోషశిక్ష నేను భరింపలేనంత గొప్పది నేడు ఈ ప్రదేశమునుండి నన్ను వెళ్లగొట్టితిని. నీ సన్నిధికి రాకుండ వెలివేయబడి దిగులుపడుచు భూమి మీద దేశదిమ్మరినై యుందును. కావున నన్ను కనుగొనువాడెవడో వాడు నన్ను చంపునని యెహోవాతో అనెను. ఆది. 4:13-14.

పాపము కేకపుట్టించును. లూకా 16౦22-24. ఈ లోకములో ఉన్నంత కాలము పాపభోగములలో జీవించిన ధనవంతుడు చనిపోయి పాతాళములో బాధపడుచు కన్నులెత్తి దూరమునుండి అబ్రహామును అతని రొమ్మున ఆనుకొనియున్న లాజరును చూచి తండ్రియైన అబ్రహామా నా యందు కనికరపడి తన వ్రేలికొనను నీళ్లలో ముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము. నేను ఈ అగ్నిజ్వాలలో యాతన పడుచున్నానని కేకలు వేసి చెప్పెను. లూకా 16:22-24. పాపపు శిక్ష భయంకరమైనది.

మనము ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించవలెను. ఏలయనగా ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు. దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము. రోమా 6:23, 8:1

-సహో. సువర్ణ రాజు

# యేసుప్రభువు అంజూరపు చెట్టును ఎందుకు శపించెను?

మత్తయి 21:18-22 మరియు మార్కు 11:12-24 యేసు తన శిష్యులతో బేతనియ నుండి యెరూషలేము వెళ్ళినారు మార్గ మధ్యములో అంజూరపు చెట్టు ఉన్నది. ఆయన ప్రతిరోజు బేతనియలో ఉన్నప్పుడు ఉదయమున యెరూషలేము దేవాలయమును వెళ్ళచుండె డివాడు. మరల సాయంత్రం బేతనియకు వచ్చేవాడు. బేతనియలో మార్త, మరియ, లాజరు ఆయనకు ఇతర శిష్యులకు పరిచర్య చేయు చుండెడివారు.

1. మొదటిగా యేసు ఆకలిగొనెను. యేసు పట్టణమునకు వెళ్ళుచుండగా
2. ఆ అంజూరపు చెట్టు త్రోవప్రక్క ఉండెను.
3. యేసు ఆ చెట్టును చూచి ఏమైన దొరుకునేమో అని దాని దగ్గరకు వచ్చెను.
4. ఆ చెట్టును పచ్చని ఆకులు తప్ప మరేమియు కనబడలేదు.
5. ఏలయనగా అది అంజూరపు పండ్ల కాలము (సీజన్) కాదు.
6. అప్పుడు ఆయన ఇక మీదట నీ పండు ఎవరును తినకుండుగాక అని చెప్పెను.
7. ఆ మాట ఆయన శిష్యులు వినిరి. ఆ తరువాత ఆయన యెరూషలేము దేవాలయమునకు వెళ్ళి దేవాలయపు పనులు ముగించుకుని సాయంత్రమునకు బేతనియ గ్రామమునకు వచ్చి మరల ఉదయమున బేతనియ నుండి యెరూషలేము దేవాలయమునకు వెళ్ళచుండగా పేతురు ఆ చెట్టును జ్ఞాపకము చేసుకుని అంజూరపు చెట్టును చూడగా వ్రేళ్ళతో సహా ఎండిపోయెను. పేతురు బోధకుడా, నీవు శపించిన అంజూరపు చెట్టు ఎండిపోయెనని చెప్పెను.

దేవుడు బేతనియ మరియు యెరూషలేము మార్గములో తన శిష్యులకు గొప్ప అద్భుతాలు చేసి చూపించెను. గొప్ప అమూల్యమైన పాఠాలను తన శిష్యులకు నేర్పించెను. తాను అద్భుతాలు చేయడమే కాక తన శిష్యులకు అద్భుతాలు ఏలా చేయవలెనని నేర్పించెను. మీరు కూడా అద్భుతములు చేయవలెనంటే ఏమి చేయాలి? అనే పాఠాలను తన శిష్యులకు క్షుణ్ణముగా తెలియపరచెను. మీరు కూడా అద్భుతములు చేయవలెనంటే మొదటిగా దేవుని యందు విశ్వాసముంచండి.

విశ్వాసులతో ఎవడైనను ఈ కొండను చూచి నీవు ఎత్తబడి సముద్రములో పడుమని చెప్పి తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పిన మాట నిజముగా జరుగునని యేసు తన శిష్యులకు అద్భుతములు ఏలాగు జరుగునని నేర్పించెను.

అద్భుతాలు మేము చేయడమే కాక అద్భుతములు మీరు కూడా ఎలాగు చేయవలెనని తన శిష్యులకు నేర్పించెను. నాయందు విశ్వాస ముంచువాడు నాకంటే అద్భుతములు చేయును. నాయందు విశ్వాసముంచువాడు నేను చేయు అద్భుతములు చేయును, వాటికంటే మరి గొప్ప క్రియలు చేయును (యోహాను 14:12)

దేవుడు చేసిన అద్భుతములు ప్రతి ఒక్కరి జీవితంలో అనేకములు కలవు, వాటిని వివరించి

వ్రాసిన యెడల అట్లు వ్రాయబడిన గ్రంథములకు భూలోకమైనను చాలదని భక్తుడైన యోహాను (యోహాను 21:25)నందు వ్రాసెను.

యేసను తన శిష్యులకు అద్భుతములు జరుగువలెనంటే దేవునియందు విశ్వాస ముంచుడి. విశ్వాసించువాడు కలవరపడడు, విశ్వాసులు నిరీక్షణ యొక్క నిజస్వరూపము అదృశ్యమైనవి ఉన్నవి అనుటకు ఋజువైయున్నది. విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము. దేవుని యొద్దకు వచ్చువాడు దేవుడు ఉన్నాడనియు, తన్ను అడుగువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా. హెబ్రీ 11:6.

నీకు జ్ఞానము కొదువుగా ఉన్నయెడల దేవుని అడుగవలెను. విశ్వాసముతో అడుగవలెను. ఏమాత్రము సందేహింపక విశ్వాసముతో అడుగవలెను. ఆయన అందరికి ధారాళముగా దయచేయువాడు. సందేహించువాడు గాలి చేత రేపబడి ఎగిరిపడు సముద్ర తరంగమును పోలియున్నాడు. ఆయన ఎవనిని గద్దింపడు. యాకోబు 1:5-8.

అందుకే దావీదు నేను ఏమియు సందేహింపక యెహోవా యందు నమ్మికయుంచియున్నాను. కీర్తన 26:1. సందేహించువానికి ఏమియు దొరకదని తన మార్గములో అస్థిరుడని, ద్విమనస్కుడని, ప్రభువు వలన అతనికేమియు దొరకదని దేవుని వాక్యము స్పష్టముగా తెలియజేయుచున్నది.

నమ్మువానికి సమస్తము సాధ్యము : మీరు ప్రార్థన చేయునపుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి. అప్పుడు మీకు కలుగునని యేసు తన శిష్యులకు నేర్పించెను. మీరు వేటిని మీ ప్రార్థనలో అడుగుదురో అవి దొరికినని పొందియున్నావని నమ్మిన యెడల వాటినన్నింటిని పొందుదురని యేసు చెప్పెను. దీనిని బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా ఆయన చిత్తానుసారముగా మనవేది అడిగినను అది ఆయన వలన మనకు దొరుకును. అడుగుట అనేది ఆయన చిత్తానుసారముగా అడుగవలెను.

దేవుడు ఎప్పుడు మనవులను ఆలకించును. మనము అడిగినది దేవుడు ఎప్పుడు మన యెడల జరిగించును. అట్లు జరుగుటకు దేవుడు షరతులు కూడా నియమించెను.

నీకు ఒకని మీద విరోధమైనను కలిగియున్న యెడల మీరు నిలవబడి ప్రార్థన చేయునప్పుడెల్ల వానిని క్షమించుడి. అప్పుడు మీ పరలోకపు తండ్రి మీ అపరాదములను క్షమించును.

అద్భుతములు మీ జీవితములో జరుగవలెనంటే లేదా మీరు చేయవలెనంటే, దేవుడు అద్భుతాలు చేయాలని కోరినచో మీరు నమ్మికయుంచుట మాత్రమే కాక, మీ పరలోకపు తండ్రి దృష్టికి మీ అపరాధములు క్షమించబడియుండవలెను. మీ పాపములు క్షమింపబడియుండవలెను. అను షరతును తన శిష్యులకు యేసు ప్రభువుల వారు సూచించుచున్నారు.

మీ పరలోకపు తండ్రి మీ అపరాధములను క్షమింపవలెనని కోరినచో మీరు నిలవబడి ప్రార్థన చేయునప్పుడెల్ల మీ విరోధులను మీకు వ్యతిరేకముగా ఉన్న వారిని తప్పక క్షమింపవలెనని యేసు తన శిష్యులను కోరుచున్నాడు. అందుకే యేసు మత్తయి 5:23-26 వ వచనములలో ఈ విధముగా సెలవిచ్చును. మీ సహోదరుని మీద కోపపడు ప్రతివాడు విమర్శకు

లోనగును. వ్యర్థుడా అని చెప్పువాడు మహాసభకు లోనగును. ద్రోహి అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును.

కావున నీవు నిలువబడి ప్రార్థన చేయునపుడు నీ ప్రార్థన విడిచిపెట్టి మొదట నీ సహోదరునితో సమాధానపడుము. ఆ తరువాత ప్రార్థన చేయుము. అప్పుడు దేవుడు నీ మనవిని అంగీకరించి అద్భుతములు చయును.

నీ యొక్క ప్రతి వాది (ఎగనెస్ట్) త్రోవలో ఉండగానే వారితో సమాధానపడుము. లేనియెడల నీ ప్రతివాది నిన్ను న్యాయాధిపతికి అప్పగించును. న్యాయాధిపతి నిన్ను బంట్రోతుకు అప్పగించును. బంట్రోతు నిన్ను చెరసాలలో వేయించును. నీవు నిర్దోషిగా నిరూపింపబడే వరకు అనగా కడపటి కాసు చెల్లించువరకు నీవు చెరసాల నుండి బయటకు రాలేవు అనెను. మీ అపరాధములు మీ పరలోకపు తండ్రి క్షమించితేనే మీరు అద్భుతములు చేయుదురని మీ అపరాధములు మీ పరలోకపు తండ్రి క్షమింపవలెనంటే మీరు మనుష్యుల అపరాధములు క్షమించవలెనని షరతును తన శిష్యులకు నియమించి యున్నాడు.

అందుకే! యోహాను 3:22 నందు మనమాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము గనుక మనమేమి అడిగినను అ ది ఆయన వలన మనకు దొరుకును. ఆయన ఆజ్ఞ ఏదనగా ఆయన కుమారుడైన యేసుక్రీస్తును నమ్ముకొని దేవునియందు విశ్వాసముంచి ఆయన ఆజ్ఞల ప్రకారము ఒకనినొకడు ప్రేమింపవలెను. ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయనయందు నిలిచియుండును. ఆయన వానియందు నిలిచియుండును. ఆయన మనయందు నిలిచియున్నాడని దేవుడు మనకుఅనుగ్రహించిన ఆత్మమూలముగా తెలుసుకొనుచున్నాము. అడుగుడి మీకియ్య బడును, వెదకుడి మీకు దొరుకును, తట్టుడి, మీకు తీయబడును, నోటితో దేవుని అడుగవలెను. కన్నులతో వెదకవలెను, చేతులతో తీసుకొనవలెను.

నోటిని నాలుకను కాపాడుకొనువాడు శ్రమలనుండి తన ప్రాణాలను కాపాడుకొనును. సామెతలు 21:23. దేహమునకు దీపము కన్ను గనుక, నీ కన్ను చెడినదైతే నీ దేహమంతయు చెడినదైయుండును. చీకటియైయుండును. మత్తయి 5:22,23 మీ చేతులు రక్తము చేతను, మీ వ్రేళ్ళ దోషము చేతను నిండియున్నవి. మిమ్మును మీరు శుద్ధి చేసుకొనుడి. యెషయా 1:15

శుద్ధమైన నోటితో అడుగు ప్రతివానికియ్యబడును. వెదకువానికి దొరుకును, తట్టువానికి తీయబడును, మీ తండ్రిని చేపనడిగితే మీకు పాము నిచ్చునా గుడ్డునడిగితే మీకు తేలునిచ్చునా! మీరు చెడ్డవారైయుండియు మీ పిల్లలకు మంచి ఈవులనియ్యనెరిగియుండగా మీ పరలోకపు తండ్రి తన్ను అడుగువారికి నిశ్చయముగా పరిశుద్ధాత్మను ఇచ్చును గదా! లూకా 11:9-13

మనము అడిగిన దేనినైనను తప్పక దేవుని దగ్గరనుండి పొందుకొనుటకు రహస్యములు

దేవునికి సమస్తము సాధ్యము, మనుష్యులకు అసాధ్యమైనవి దేవునికి సమస్తము సాధ్యము.

1. మాటిమాటికి సిగ్గుమాని అడుగవలెను. లూకా

11:5-8. మీలో ఎవనికైనా ఒక స్నేహితుడు ఉండగా ఆ స్నేహితుడు అర్ధరాత్రివేళ వచ్చి స్నేహితుడా నా స్నేహితుడు ప్రయాణము చేయుచూ మార్గమధ్యములో నా యొద్దకు వచ్చియున్నాడు. అతనికి పెట్టుటకు నా యొద్ద ఏమియు లేదు.. అతడు స్నేహితుడైనందున తన పిల్లలు తనతో నిద్రించుచున్నప్పటికి తలుపు వేసియున్నప్పటికి, తనకు బాధ కలిగించు చున్నప్పటికి, తాను ఇయ్యకపోయినను అతడు సిగ్గుమాని మాటిమాటికి అడుగుటవలన అతడు లేచి తన స్నేహితునికి కావలసిన వన్నియు ఇచ్చును. అటువలెను మీరును అడుగుడి అప్పుడు మీరు తప్పక పొందుకొందురని యేసు చెప్పెను.

2. విసుగక నిత్యము ప్రార్థన చేయుచుండలెను. పొందుకొనేంతవరకు ప్రార్థించవలెను. లూకా. 1:8. విశ్వసించి ప్రార్థించవలెను.

ఒక విధవరాలు దేవునికి భయపడని మనుష్యులను లక్ష్యపెట్టని అన్యాయస్థుడైన న్యాయాధిపతి దగ్గరకు వచ్చి నాకును నా ప్రతివాధికిని న్యాయము తీర్చుమని అడుగుచూ వచ్చెను. కాని అతడు న్యాయము తీర్చకుండెను. అయినను ఆ విధవరాలు మాటిమాటికి ఆ న్యాయాధిపతి దగ్గరకు వచ్చి నాకు న్యాయము తీర్చుమని గోజాడినందువల్ల ఆ అన్యాయస్థుడైన న్యాయధిపతి న్యాయము తీర్చుటకు నిర్ణయించుకొనెను.

దేవుడు తాను ఏర్పరచుకొనిన వారు దివారాత్రులు దేవునికి మొఱ్ఱపెట్టుచుండగా దేవుడు వారికి న్యాయముతీర్చడా! అన్యాయస్థుడైన న్యాయాధిపతి న్యాయము తీర్చెను. దేవుడు తన బిడ్డలకు త్వరగా న్యాయము తీర్చును. వారి విషయము దేవుడు దీర్ఘశాంతము చూపుచున్నాడు. దేవుడు తన బిడ్డలు సంపూర్ణ విశ్వాసము కలిగి జీవించాలని కోరుచున్నాడు. ఆయన వచ్చు వరకు సంపూర్ణ విశ్వాసము కలిగి జీవించాలని ఎంతో కోరుచున్నాడు.

3. విశ్వాసముతో అడుగులు వేయాలి. యెహెజ్కేలు 4:7 అధ్యాయములో దేవుడు యెహెజ్కేలును తోడుకొని, నడిపిస్తూ మందిరములో గడపకింద నీళ్ళు ఉబికి తూర్పుగా పారుచు బలిపీఠమునకు దక్షిణముగా తరువాత ఉత్తరపు గుమ్మము ద్వారా నడిపించి నీళ్ళు ఉబికి పారుచుండును,

ఆ నీళ్ళతో నడిపించి వెయ్యిమూరులు కొలచి చీలమండల లోతు మరల వెయ్యి మూరలు కొలచి మోకాళ్ళ లోతు మరల వెయ్యి మూరలు కొలచి మొల లోతు చివరిగా వెయ్యి మూరలు కొలచి వీలులేనంత ఈదలేనంత విశ్వాసము గల నదిలో నడిపించెను. యెహెజ్కేలు దేవునికి లోబడినాడు కాబట్టి అంతలోతైన విశ్వాసముగల నదిలో నడిపించి సముద్రపు నీళ్ళను మంచి నీళ్ళగా చేసి చేపలు విస్తారముగా మంచినీళ్ళతో ఆరోగ్యముగా అగునట్లు చేసెను. ఆ నదితీరమున ఆహారమిచ్చు సకల జాతి వృక్షములు పెరుగును. వాటి ఆకులు వాడిపోవు వాటి కాయలు ఎప్పటికి రాలవు. అది పరిశుద్ధమైన నది విశ్వాసపు నీరు కాబట్టి ఆ చెట్లు నెల నెలకు కాయలు కాయును. వాటి పండ్లు ఆహారముకు, ఆకులు ఔషదముకు వినియోగించును.

4. విస్తారమైన వర్షము వచ్చునట్లుగా ధ్వనిపుట్టుచున్నది. 7 సార్లు విశ్వాసులుతో ప్రార్థించాలి.1 రాజులు 18:14-46. ఏలియా కర్మేలు పర్వతము మీద నేల మీదపడి మోకాళ్ళ మధ్య ముఖము ఉంచుకొని తన దాసుడైన

ఏలీషాతో నీవు పర్వతము మీదికి పోయి సముద్రము వైపు చూడు. విస్తారమైన వర్షము వచ్చునట్లుగా ధ్వని పుట్టుచున్నదనగా ఎలీషా మెరక ఎక్కి పారచూచి ఏమియు కనబడ లేదనగా ఏమియు ఇంకా "ఏడు మారులు పోయిచూడమని చెప్పగా" ఏడుమారులు మనిషి చెయ్యి అంత చిన్న మేఘము సముద్రమునుండి పైకి ఎక్కుట చూచుచున్నావనెను. అంతలో ఆకాశము, మేఘములతోను, గాలివానతోను కారు కమ్మి విస్తారమైన వానకురిచెను.

దేవుడు విశ్వాసముతో సమస్తమును సృజించెను, భూమి మీద దేనిని బంధించుదురో పరలోకమందు బంధింపబడును. దేనిని విప్పుదురో పరలోకమందు విప్పబడును. మీకు అసాధ్యమైనది ఏదియు ఉండదని తన శిష్యులకు నేర్పించెను.

పాతాళలోకద్వారములు మీ యెదుట నిలువనేరవని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. భూమి మీదను, పరలోకమందును మీకు సర్వాధికారమియ్యబడియున్నది. సమస్త జనులను నాకు శిష్యులుగా చేయుడి. తండ్రియొక్కకు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మనామములో వారికి బాప్తీస్మమియ్యుడి.

దేవుడు విశ్వాసముంచుట ద్వారా అద్భుతములు చేయవలెనని తన శిష్యులకు తర్ఫీదు ఇవ్వడానికి అంజూరపు చెట్టును శిష్యులు చూచుచుండగా శపించి అద్భుతములు చేసెను.

దేవుని వలన వేలు ఆశ్చర్యకార్యములు జరిగించెదరు. మనశత్రువులను అణగద్రొక్కు వారు ఆయనే. కీర్తన 108:13. మా యుద్ధోప కరణములు శరీరసంబంధమైనవి కావు.

## ఆరోగ్య శీర్షిక

## రక్తపరీక్ష-హెచ్.బి.ఏ.1.సి

ఇది ఒక రక్తపరీక్ష. తినకముందైన, తిన్నతరువాత అయినా చేయించుకోవచ్చు. ఈ పరీక్ష మధుమేహవ్యాధి అంటే షుగర్ లేదా డయాబిటీస్‌కి సంబంధించినది. దీనివలన గడచిన మూడు నెలలు మన రక్తములో షుగరు ఏ విధముగా ఉన్నది. ఎంత శాతము ఉన్నది అనేది తెలుస్తుంది. ఈ పరీక్ష వలన ఉపయోగము ఏమిటి? మనకందరికి తెలుసు. షుగరు (చెక్కర) గ్లూకోస్‌గా మారుతుంది, మన రక్తములో అవి ఇలా మారాకా ఈ గ్లూకోస్ ఇన్‌సులిన్ వలన మన అవయవాలు లోనికి వెళ్ళి మనకు సరిపడా శక్తిని ఇస్తుంది. అయితే షుగర్ వ్యాధిలో ఇది జరగడము తగ్గుతుంది. అందువలన గ్లూకోస్ రక్తంలోనే ఉండిపోయి పలు అవయువములను పాడుచేస్తుంది. కాబట్టి ఈ పరీక్ష చేసి గత మూడు నెలలుగా షుగరు ఎంత ఉంది అని తెలుసుకుని తద్వారా శరీరములోని అవయవాలు ఏమన్నా పాడవుతున్నాయా అని తెలుసుకోవచ్చు.

హెచ్.బి.ఏ.ఐ.సి : 6.5 నుండి 7 వరకు ఉండవచ్చును. అంతకు మించి ఉంటే వైద్యుని సంప్రదించి సరైన వైద్యం తీసుకోవాలి.

– డా॥ వి.వి. చందర్

-పాస్టర్. ప్రభాకర్

# తండ్రిప్రేమించిన తనయుడు

ఇతడే ఆ చిన్న కుమారుడు! తండ్రిని తిరస్కరించిన తనయుడు! తప్పిపోయిన కుమారుడు! ఇది ఆనాడు సనుగుకొను చున్న పరిసయ్యులకు, శాస్త్రులకు యేసుక్రీస్తు పరలోక తండ్రి యొక్క ప్రేమ సంకల్పాన్ని తెలియజేయు నిమిత్తం చెప్పిన ఉపమానము అయిన ప్పటికీ, నేడు దేవుని పిల్లలని పిలువబడు చున్న వారనేకులలో ఆ ఉపమాన ప్రత్యక్షత స్పష్టముగా కనబడుచున్నది. తండ్రి ప్రేమ ఋజువ గుటకు కుమారుని ప్రవర్తనలోని పతనాలను తేటగా చెప్పవలసి వచ్చిందేగాని కుమారుని తప్పలను ఎత్తి పరిసయ్యులకు చూచించవలెనని కాదు ఈ ఉపమానం చెప్పింది. అయినప్పటికీ ఆ కుమారుల ప్రవర్తన నేడు మనకందరికీ ఒక గొప్ప పాఠముగాను, సార్వత్రిక సంఘానికి ఓ గొప్ప దిద్దుబాటు సందేశముగాను ఉ న్నదనుటలో ఏ సందేహము లేదు. తనను తిరస్కరించి వెళ్ళిపోయిన ఆ చిన్న కుమారుని యెడల ఆ తండ్రికి ఉన్న ప్రేమ ఎంతో గొప్పది అనుటకు ఐదు ఋజువులు ఈ ఉపమానములో చూడగలము.

**1. ఎదురు చూచుచుండెను :**

వాడింక దూరముగా ఉన్నప్పుడు (వ.20) అనగా అతడు ఇల్లు విడిచి వెళ్ళినది మొదలుకొని తిరిగి రావాలనే కోరిక, వస్తాడనే ఆశ ఆ తండ్రి కలిగియుండి ఎదురు చూచుచున్నాడు. గనుకనే వాడింక దూరముగా ఉన్నప్పుడే చూశాడు. కుమారుడు తండ్రిని చూడకమునుపే తండ్రి కుమారుని చూశాడు. ఇది ఎంత గొప్ప ప్రేమ!

దేవుని ప్రేమ మనజ్ఞానమునకు మించినది. ఆ ప్రేమ యొక్క పొడవు, వెడల్పు, లోతు, ఎత్తు ఎంతో తెలుసుకొను నిమిత్తము, ఆ ప్రేమయందు మనం వేరు పారిన వారమై యుండాలని పౌలు కోరి ప్రార్థిస్తున్నట్లుగా ఎఫెసీ 3:15-18లో వ్రాయబడియున్నది. “తమ ఆలోచనలనను సరించి చెడుమార్గమున నడుచు కొనుచు లోబడని ప్రజలు వైపు దినమంతయు నాచేతులు చాపుచు న్నాము” యెషయా 65:2. “ప్రయాస పడి భారము మోయుచున్న సమస్త జనులారా నాయొద్దకురండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును. మత్తయి 11:28 ఈ మాటలన్నీ తనకు దూరమైన తన పిల్లలందరూ తిరిగి రావాలనే ఎదురు చూపులతో మన పరలోకపు తండ్రి పలికినవే. ఆ తండ్రికి అన్నిటికంటే ఎక్కువ నీవు, నేనే. అందుకే మనం కావాలనీ, రావాలనీ ఎదురుచూస్తు ఉన్నాడు. ఆయనకు దేనిమీద అంత ఆశలేదు, అంతగా మాట్లాడుటలేదు. ఎప్పుడూ కళకళలాడుచూ ఉండే ముఖము విచారముతో కప్పబడింది. భోజనము, నిద్ర పూర్తిగా తగ్గిపోయాయి. ఆయనకు ఒకటే

ఆలోచన ఒకటే చూపు... ఎదురుచూపు.

**2. ముద్దు పెట్టుకొనెను :**

పరుగెత్తికొని మెడమీదపడి ముద్దుపెట్టు కొనెను (వ.20) గొప్ప ప్రేమను, సమాధానాన్ని మరియు సాన్నిహిత్యాన్ని తెలియజేస్తుంది. తన దగ్గరకు వచ్చే కుమారుని దూరములో ఉండగానే చూశాడు. పరుగెత్తుకెళ్ళడు, మెడమీద పడ్డాడు, ముద్దు పెట్టుకున్నాడు. నిజానికి ఆ సమయములో ఆ కుమారుని పరిస్థితి మరో వ్యక్తి ముట్టుకొనే విధంగా లేదని మనమూహించగలము. అంతమురికిగాను, దుర్వాసనతోను దారిద్ర్యముతోను వున్న వానిని చూచినప్పుడు ఆయనకు ప్రేమ పుట్టుకొచ్చిందే గాని మరో భావమేమీ రాలేదు. బూజుపట్టిన ఒక బొమ్మలాగ ఉన్న అతనిని కౌగిలించుకొన్నాడు ఆ ప్రేమమూర్తి! నీ వెలగున్నా పరవాలేదు, నేను నిన్ను అంగీకరిస్తున్నా అన్నట్లుగా ముద్దు పెట్టకొన్నాడు. ఎంత మధురమైన అనుభూతి.

ఆయన తన పిల్లలను ముద్దాడువాడు. అందుకే "ముదిమి వచ్చువరకు నిన్ను ఎత్తుకొనువాడను నేనే" యోషయా 46:4 అంటున్నాడు. అనగా మనము పూర్తి ముసలివారమయ్యే వరకు ఎత్తికొని ముద్దాడుతాడన్న మాట. ఇహలోక తల్లిదండ్రుల ముద్దులకు మనం కొంత కాలమే నోచుకున్నాము గాని, మన పరలోకపు తండ్రి ముద్దులకు మనం ముసలివారమయ్యేవరకు అర్హులమే. 'నా యొద్దకు వచ్చువారిని నేనెంత మాత్రమును త్రోసివేయను' ఎంత ఘోర పాపాత్ములనైనా ఆయన చేర్చుకొనును. ఆయన పాపమును ద్వేషించి పాపిని ప్రేమించువాడు. మన పాపమెంత ఘోరమైనదైనా మన పరలోకపు తండ్రి పరిహరించలేనంత గొప్పదికాదు. ఆయన ప్రేమ స్వరూపి మాత్రమే కాదు. సర్వాధికారి కూడా! ఇంత గొప్ప దేవుని తండ్రిగా కలిగియున్న మనము ఎంత ధన్యులము.

**3. వస్త్రము, ఉంగరము, చెప్పలు తొడిగించెను :**

ప్రశస్త వస్త్రము త్వరగా తెచ్చి వీనికి కట్టి వీనిచేతికి ఉంగరము పెట్టి పాదములకు చెప్పలు తొడిగించుడి (వ.22) ఈ వచనము చదివినప్పుడెల్లా మనకు ఒక అనుమానము రాకమానదు. తనవన్నీ మూటగట్టుకొని పోయిన ఆ చిన్న కుమారునికి సరిపోయే వస్త్రము, వ్రేలికి సరిపోయే ఉంగరము, పాదాలకు సరిపోయే చెప్పలు ఎక్కడనుండి వచ్చాయి? 13వ వచనమును బట్టి అతడేమి మిగల్చలేదు. "సమస్తమును కూర్చుకొని వెళ్ళిపోయాడు" అని వ్రాయబడియున్నది గదా? అయితే అవి ఎక్కడివి? మరొకనివి తెచ్చి ఇతనికి తొడిగించమంటున్నాడా? కాదు కాదు.. అవన్నీ ఆ చిన్న కుమారుని సైజుతోనే తయారు చేయించబడ్డాయి. అంటే వాటిని ముట్టకే అతడు విడిచివెళ్ళాడా? అన్నింటితోనే వెళ్ళిపోయాడుగదా! అయితే ఇవెక్కడవి? ఇవి తండ్రే సిద్ధపరచి

ఉంచాడు. ఎంత ఆశ్చర్యమైన ప్రేమ ఇది! తనకుమారుడు తిరిగివస్తాడనే ఆశకు, తప్పక వస్తాడనే ఆ తండ్రి నిశ్చయతకు ఇవి మచ్చు తునకలు కావా? తన కుమారుని కొలతలన్ని ఆ తండ్రికి వివరంగా తెలుసును. తను బిడ్డల తలవెంట్రుకలు లెక్కించి ఆ సంఖ్యను ఖచ్చితముగా ఎరిగినవానికి మరుగైనది ఏముం టుంది. అరికాలు మొదలుకొని నడినెత్తి వరకు మన నిర్మణపు కొలతలన్నీ ఆయన దగ్గర లిఖితమై ఉన్నాయి. కీర్తనలు 137:1-6 ఆయనకు మన యెడల ఉన్న వ్యక్తిగత శ్రద్ధాగుక్తులకు ఇది ఎంత మంచి నిదర్శనము. రెండవదిగా "ఇకమీదట నీ కుమారుడనని అనిపించుటకొనుటకు యోగ్యుడను కానసెను. (వ.21) అయితే తండ్రి తన దాసులను చూచి (వ.22) "అయితే" అను మాటను గమనించండి. నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కానని తాననుటకు ఈ ప్రస్తుత పరిస్థితే కారణం గనుక "వెంటనే వీనికి ప్రశస్థవస్త్రము, ఉంగరము చెప్పలు తొడిగించుడి" అని తన దాసులకు ఆజ్ఞాపించెను. తన కుమారుని కుమా రత్వపు స్థాయికి ఏ మాత్రము కొదువ ఉండుట తండ్రి సహించలేకపోయాడు. ఎంత కృపామయుడు!

**4. విందు చేయించెను :**

"క్రొవ్విన దూడను తెచ్చి వధించుడి, మనము తిని సంతోషపడుదుము" (వి.23) విందు విజయానికి, సంతోషా నికి, సహవాసానికి గురుతుగా వుంది. ఆ తండ్రి పొందిన విజయమేమిటి? తాను ఎదురుచూస్తున్న తన కుమారుడు తిరిగి రావడమే! ఆనాటి నుండి నేటివరకు ఓడిపోయిన వానివలె కృంగిపోయి యున్నాడు. లోలోపలే కుమిలిపోతూ ఉండేవాడు. మరిఇప్పుడు అలా లేడు. మరో గొప్ప రాజ్యమును జయించిన రాజువలె చాలా విజయోత్సాహంగా ఉన్నాడాతండ్రి. ఇప్పటివరకు తన కుమారుని ప్రవర్తన ద్వారా తన నామమునకు అవమానం వచ్చింది. ఆ నిర్దోషియైన తండ్రి ఇతరులచే నిందించబడి దూషింపబడ్డాడు. (రోమా 2:24) అందరికీ ఆయన తృణీకరింప బడిన వాడయ్యాడు. కాని ఇప్పుడు తిరిగి వచ్చిన అదే కుమారుని ద్వారా ఆయన నామము మహిమపరచబడింది. ఇప్పుడిక ఆయనను నిందించగల వారెవరు? ఔను, తన పిల్లలు తనతోఉ ండడం, తనవలె ఉండడం తనకు మహిమకరమైన విధంగా జీవించడమే మనపరలోక తండ్రికి విజయం.

యోబు దేవునికి సాతానుపై విజయం తెచ్చాడు. యోబుకు తెలియకుండానే దేవుడు, సాతానుడు పందెంవేసుకున్నారు. అందులో ఎవరు విజయం సాధిస్తారన్నది యోబు ఓర్పు, సమర్పణ, ప్రవర్తనలపై ఆధారపడి ఉంది. అంతిమ విజయం దేవుడేపొందాడు, యోబు రెండంతలుగా దీవించబడ్డాడు. షడ్రకు, మేషాకు,

అబెద్నగో అను వారు రాజు ముఖమును వికారము చేసి దేవునికి విజయాన్ని తెచ్చారు. దాని. 3:19. "అగ్నిగుండము నుండి మమ్మును తప్పించి రక్షించుటకు మా దేవుడు సమర్థుడు" ఆయన శక్తిని చాటుచున్నారు. "నీ వశమునపడకుండ ఆయన మమ్ము రక్షించును... ఆయనపై వారికున్న విశ్వాసాన్ని చాటుచున్నారు. "ఒకవేళ ఆయన రక్షింపకపోయినను" ఆయనపై వారికున్న ప్రేమ చాటుచున్నారు. దాని. 3:17 అంతిమ వియజం దేవునికే కలిగింది. రాజ్యమంతటా దేవుని నామము చాటించబడింది. షద్రకు, మేషాకు, అబెద్నగోల బబులోను రాజ్యసంస్థానము లలో హెచ్చించబడ్డారు.

దానియేలు బబులోను శాసనములకంటే దేవుని నియమాలకే ప్రాధాన్యతనిచ్చి జ్ఞానులయెదుటను, రాజుల యెదుటను దేవునికి గొప్ప విజయము తెచ్చాడు. మన దేవుడు క్రూరసింహముల నోళ్ళుమూయిం చగలవాడని ఋజువు చేశాడు. దేవుడు బహుగా ఘనపరబడ్డాడు. రాజులు గతించిపోయారు కానీ దానియేలు వర్థిల్లుచూ సాగిపోయాడు. దాని. 6:28 చూశారా, వీరిందరి ద్వారా దేవుడు విజయఢంకా మ్రోగించి విందులు చేస్తున్నాడు. తన కుమారులు తన పక్షముగా నిలబడితే చాలు, అంతా ఆయనే చేసి జయధ్వజమెత్తుతాడు అనడానికి పైవారంతా ఋజువులుగా వున్నారు గదా! వీరిలో ప్రతివారు తమ్మునుతాము త్యజించుకొని దేవుని ఘనపరచడానికే తీర్మానం చేసుకున్నారు. గనుక దేవునికి మహిమ మరియు వారికి గొప్ప దీవెన దొరికింది.

**5. చనిపోయి మరల బ్రతికెను అని చెప్పెను :**

"ఈనా కుమారుడు చనిపోయి మరల బ్రతికెను. తప్పిపోయి దొరికెనని చెప్పెను (వి. 24) ఒక విధంగా ఆలోచిస్తే ఈ మాటలతో ఆ కుమారుని గతస్థితిని పూర్తిగా అర్థం చేసుకోవడం కష్టమే. అసలు యేసుక్రీస్తు ప్రభువు ఈ లూకా 15వ అధ్యాయములో 3 ఉపమానములు చెప్పారు.

**గొఱ్ఱె :** ఇది శరీరము, ప్రాణము మాత్రమే కలిగి ఉంటుంది. గానీ దీనికి ఆత్మలేదు. ఆకు, ఆలములు తిని బ్రతుకుతుంది. తన జీవితాన్ని తనకు ఉపయోగకరముగా అభివృద్ధి చేసుకొనుట దానికి తెలియదు. ఎటుమేత దొరికితే అటే సాగిపోతుంది. అది తప్పిపోవుటకు కారణం దాని అజ్ఞానమే. దానికి, కాపరికి మధ్య ఏ మనస్పర్థలు లేవు, మిగిలిన తొంబదితొమ్మిది గొఱ్ఱెలకు దానికి మధ్య విభేధాలు ఏమీ లేవు. కాపరిని, తోటి గొఱ్ఱెలను విడిచి దారి తప్పిపోవుచున్నానని దానికి తెలియదు. నేలకు తలబెట్టి దృష్టంతా గడ్డిపైనే కేంద్రీకరించి అలా మేసుకుంటూ ఎక్కడికోవెళ్ళిపోయింది. ఆ అరణ్యములో దానిని చంపితినేసే క్రూరమృగాలుం టాయని దానికి తెలియదు. ఏదైనా అటువంటి మృగం కనబడితే పారిపోతుం దంతే. దానికి ఆలోచనాశక్తి, లేవు పరిశు ద్ధమైనవే. దానికి మంచి చెడ్డలు కూడా తెలియవు. కాబట్టి ఈ గొఱ్ఱెలను 'తప్పిపోయినవి' అనవచ్చు.

-పాస్టర్ పి. ఐజక్

# దేవునితో ఐక్యత

క్రీస్తునందు ప్రియులు సిలువనీడ పాఠకులకు చదువరులకు ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీ అందరికి క్షేమాభివృద్ధి కలుగునుగాక. మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీ ఆత్మకు తోడైయుండును గాక.

ఎల్లప్పుడును దేవునితో ఐక్యత కల్గి యుండిన అనుభవమును దేవుని బిడ్డలుగా ఉన్న మనము కలిగియుండా లని కోరుచున్నాను. ప్రభువు మనతో పాటుగా నడవాలని కోరుచున్నాడు. మనతో మాట్లాడలని కోరుచున్నాడు. మన స్వరమును ఆయన వినాలని ఆయన స్వరము మనము వినాలని ఆయనలో మనము కలసియుండాలని కోరు చున్నాడు. మనము కూడా దేవునితో నడిచి మాట్లాడే అనుభవములోనికి ఎదగవలసిన అవసరత ఎంతైన ఉన్నది. ఇందుకు కావలసినదేమిటంటే జ్ఞాన మును భోదించె వాక్యము తెలివిని కలిగించె వాక్యము ఇవి మీకు సహాయము చేయును. ఈ వరములన్నియు దేవునిలో చాలా సన్నిహితముగా నడుచుటకు మనకు సహాయపడును దేవుని చిత్తమును మనము తెలిసికొనుటకు ఆత్మ పరిస్థితులను మనము గ్రహించుటకు ఈ వరములు మనకు సహాయపడునని చెప్పవచ్చును. ఐతే మీ హృదయములో మీకుండవలసిన ఆకాంక్ష ఆశ ఏమైయుండాలి? ఆయనతో ప్రతినిత్యము మాట్లాడాలి. ఆయనతోనే కాలము గడపాలి యేసు నేను ఒకటైపోవాలి. యేసులాగా ఉండాలి. అనే ఈ ఆశ మనలో పెరుగుచూ రగులుచుండవలెను. కీర్తన 17:15. ఆశను ఆయన ముఖదర్శనములో తీర్చుకొన వలెను కీర్తన 116:9

చల్లపూటను ఆదామును అతని భార్యయు తోటలో సంచరించుచున్న దేవుడైన యెహోవా ఎదుటికి రాకుండ తోటచెట్ల మధ్యను దాగుకొనెను. ఆది 3:8 ఆదాము హవ్వ దేవుడైన యెహోవా స్వరమును విని కూడా దేవుని ఎదుటకు రాకుండ దాగియున్నారు. అని వాక్యం చెప్పుచున్నది. అలాగైతే ప్రభువు ఆదాము హవ్వలో ఎంతో స్నేహముగా సన్నితముగా వున్నాడో అనే విషయమును ఈ వాక్యము ద్వారానే తెలుసుకోవచ్చును. ప్రభువు తండ్రి వలె తన యొక్క బిడ్డలతో మాట్లాడుచుండగా ఎంతో వాంఛతో వారిని వెదుకుచు వచ్చును వారిలో మాట్లాడినట్లుగా ఈ సందర్భములో చదువుచున్నాము. వారు కూడా దేవునితో సన్నిహితముగా

మెలిగినట్లుగా తెలియుచున్నది. వారిరువురు దేవునితో ఎంతో సన్నిహితమైన స్నేహము ఏర్పాటు చేసుకొనునట్లుగా చదువుచున్నాము. దేవుడు మానవున్ని సృష్టించుటకు గల ముఖ్యకారణము మనిషిని గూర్చిన దేవుని యొక్క ఉద్ధేశ్యము ఆయన స్వరమును విని ఆయనతో కలిసి స్నేహం చేయాలని ఆయనలో నడవాలనియే కదా.

దేవుని ద్వారా ఆయన యొక్క స్వరూపములో సృష్టింపబడిన ఆయన యొక్క పిల్లలైన మనము కూడా ఆయనతో మాట్లాడుచు ఆయనతో సన్నిహితముగా మెలుగుచూ ఉండవలెను. ఆయన కూడా మనలో స్నేహముగా సన్నిహితముగా మెలగాలని కోరుచున్నాడు. అందుకు కావలసిన మన హృదయాభిలాషను ఆయనతో చెప్పుకోవాలి. ఇదియే మన దేవుని యొక్క ఆశయైయున్నది. అందు కొరకే ప్రభువు మనలను సృష్టించి యున్నాడు. ఈ కృపను మన ఆది తండ్రియైన ఆదాముగారు పోగొట్టుకున్నాడు.

పరిశుద్ధ గ్రంథము క్షుణ్ణంగా చదివితే ఎంతోమంది పరిశుద్ధులు ఇటువంటి ఉన్నతమైన అనుభవమును అనుభవించునట్లుగా చదువుచున్నాము. పాత నిబంధనలో హనోకు, మోషే, నోవాహు, అబ్రహాము ఇలాగున కొందరు మాత్రమే పరిశుద్ధులుగా ఇంకా అనేకులు జీవించినట్లుగా చదువుచున్నాము. యేసుక్రీస్తు మరణించి దేవాలయము యొక్క తెర దానికదే చినిగిపోయినప్పుడు మనకు దేవునికి మధ్యలో ఉన్న సన్నిహితమైన బంధమును స్నేహమును యేసుక్రీస్తు ద్వారా తిరిగి కలిగెను. ఆదాము ద్వారా తెగిపోయిన స్నేహము సన్నిహిత సంబంధము యేసుక్రీస్తు అను మన రక్షకుని ద్వారా తిరిగి అనుగ్రహింపబడెను. కనుక ఈ అనుభవమును మన మందరము పొందుకోవచ్చును. ఇది పొందుటకు మొదటిగా మీలో వాంఛ ఏర్పాడాలి. దేవునితో నడుచుట అనేది మనము దేవునితో మాట్లాడుట మాత్రమే కాదు గాని ఆయన మనతో మాట్లాడవలెను. సాధారణముగా మనము ప్రార్థనలో మోకరించినప్పుడు ఆయనతో మాట్లాడుచున్నాము. వచ్చేస్తున్నాము అలాగున కాదు ఆయన మాట్లాడునది కూడా మనము వినాలి. మీరు ప్రార్థన చేసిన తర్వాత ప్రభువు మన ప్రార్థన వినుచున్నాడు. అని వచ్చేయుట కాదు.

ఆయన సన్నిధిలోనికి పోయి ప్రభువా, దేవా నా ప్రార్థనకు నీవు ఏమి జవాబిచ్చుచున్నావు? ఇందుకు నేనేమి చేయాలి. నాకు తెలియజేయుము, నాకు నేర్పించుము అని చెపుతూ ఆయన

యొక్క ప్రత్యుత్తరము కొరకు మీరు ఎదురు చూచినప్పుడు ఆయన తప్పకుండా జవాబు ఇస్తాడు. మనం కొన్ని నిమిషాలు ప్రార్థన చేసి ప్రభువు మనతో మాట్లాడుటకు ఆయనకు సమయము నివ్వకుండానే చివరకు ఆమేన్ అని చెప్పి ప్రార్థన సమయమును పూర్తి చేస్తాము, ముగిస్తాము. ప్రభువు ఏమనుకొను చున్నాడో ఎలాగు ప్రతిస్పందించుచున్నాడో, ఏమైన ఆలోచన చేస్తున్నారా? ప్రభువు అనుకుంటాడు, వారు మాట్లాడినది నేను విన్నాను. మరి నేను మాట్లాడేది కూడా వారు వినాలి కదా! ఓహో నేను మాట్లాడేది వారికిష్టం లేదేమో కాబోలు అనుకొనుచు దు:ఖముతో తిరిగి యేసయ్య వెళ్ళిపోతా రేమో, కాదా!

హనోకు దేవునితో నడచిన తరువాత దేవుడతని తీసికొనిపోయెను గనుక అతను లేకపోయెను ఆది. 5:22. హనోకు 300 సంవత్సరాలు దేవునితో సంచరించు చున్నాడని దేవుని వాక్యములో చదువుచున్నాము. బైబిల్లో హనోకును గూర్చి చాలా తక్కువగానే వ్రాయబడింది. కాని క్రొత్త నిబంధనలో యేసు యొక్క రెండవ రాకడను గూర్చి హనోకు ప్రవచనము చేప్పాడు. “సుమారుగా 300 ఏళ్ళు దేవునితో సంచరించిన ఆ మహాభక్తుడు మరియు దేవుడు” ఒక్క రోజు కూడా తప్పకుండా ప్రతి రోజు ఏమేమి మాట్లాడుకొని యుంటారో అని ఆలోచన చేద్దాం. తప్పకుండ దేవుని యొక్క రహస్యములన్నియు మనస్ఫూర్తిగానే హనోకులో దేవుడు చెప్పియుంటాడు అని నా అభిప్రాయము, ఒక వేళ ఆయన ఏమైన చెప్పియుండవచ్చును నేను అబ్రహామును ఏర్పాటు చేసుకొనబోవు చున్నాను, అతని ద్వారా అతడి యొక్క సంతానమును నేను వర్ధిల్లచేయబోవు చున్నాను. వారికి నేను పాలు తేనెలు ప్రవహించె దేశమును ఇవ్వబోవుచున్నాను. అందులో నుండి యూదా గోత్రంలో నుండి ఒక దైవకుమారుడు అవతరించబోవు చున్నాడు. ఆయన ఈ లోకమును పాపము నుండి, శాపము నుండి ప్రజలను రక్షించుటకు ఆయన సిలువలో మరణించబోవుచున్నాడు. మరణించిన మూడవ రోజునే ఆయన తిరిగిలేచి పరలోకమునకు ఎక్కిరాబోవుచున్నాడు. తర్వాత యుగసమాప్తిలో వేలాదిమంది దేవదూతలతో కలసి తిరిగి మరలా ఈ భూలోకమునకు రాబోవుచున్నాడు. అను దైవ రహస్యములను గూర్చి తీర్పును గూర్చి శిక్షను గూర్చి నరకమును గూర్చి దేవుడు మాట్లాడియుంటాడు. యూదా 1:14-15 హనోకు వలె మీరు కూడా దేవునితో సన్నిహితముగా, స్నేహము చేసి చూడండి

అప్పుడాయన తన హృదయవాంఛలను కోర్కెలను మీతో తప్పకుండా చెప్పుతాడు. నిన్ను గూర్చి నీ సంతానమును గూర్చి దేవుడు తప్పకుండా బయలుపరుస్తారు. ఆయనతో నడవవలెననగా ఎలాగు అనగా ప్రార్థన మరియు వాక్యద్యానము ఆది అపోస్తలుల వాక్యమందును ప్రార్థన యందును ఎడతెగక యుండిరి. వారు విద్యలేని పామరులైనను భూలోకములను తలక్రిందులుగా చేయువారునైయుండిరి. వారు యేసుతో కూడా ఉండిన వారు ఆయనతో నడచినవారు అద్భుతాలు, సూచక క్రియలు, స్వస్థతలు, మహత్కార్యములు వారి ద్వారా జరిగెను. దేవునితో ఐఖ్యత కలిగి జీవించుటద్వారా దేవుని శక్తి ప్రేమ, అభిషేకం, విశ్వాసము ఆత్మవరములు మరియు ఆత్మఫలము ఇవన్నియు ఆయనతో కలసి నడచి జీవించువారి ద్వారా జరుగును. అ.పో.కా 10:8 కొర్నేలి కూడా తన యొుద్ద ఎల్లప్పుడు కనిపెట్టువారిలో నమ్మకమైన పని వానిని వాడుకున్నాడు.

"ప్రభువుతో అన్నివేళల నడుచుట కంటే దేవుని యొక్క ప్రవక్తలు లేదా దేవుని యొక్క దాసులు ఉండుట అని అర్థము కాదు గాని, హనోకు దేవునితో నడచిన తరువాత దేవుడతని తీసికొనిపోయెను. గనుక అతడు లేకపోయెను ఆది. 5:22. హనోకునకు కూడ ఒక కుటుంబము భార్య, పిల్లలు, బాధ్యతలు కూడా ఉన్నాయి. వీటన్నిటి మధ్యలో ఈ పరిస్థితులలో కూడా అతడు దేవునితో నడచినవాడు.

నోవాహు దేవునితో సంచరించుచుండెను (నడిచెను) ఆది. 6:9 నోవాహు కూడా కుటుంబముతో జీవించువాడే తన యొక్క భార్య బిడ్డలు కొరకు కష్టపడి శ్రమించే వాడు. అయినను ఇతను కూడా దేవునితో అన్యోన్య సంబంధము కలిగి ప్రభువుతో ఐక్యత కలిగి యున్నవాడే

దేవుడు అబ్రహాముతో మాటలాడుట చాలించిన తరువాత అతని యొద్ద నుండి పరమునకు వెళ్లెను. ఆది. 17:22 ప్రభువు తన భక్తుడైన అబ్రహాముతో మాట్లాడిన తరువాత లేచి వెళ్లెను. అనగా ప్రభువు పరలోకమును విడచి వచ్చి అబ్రహాము నకు ముందుగా నిలబడి మాట్లాడియున్నాడు. ఇద్దరు సంభాషించుకొన్నారు. చాలా మాట్లాడుకొనిన తరువాత నేను బయలు దేరుచున్నాను. అని చెప్పి ప్రభువు పరమునకు వెళ్ళిపోయారు. ఎంత అద్భుతమైన అనుభవమో ఇది. అబ్రహాము జీవితమును గమనించినప్పుడు దేవునితో ఎంతో సమీపముగా, స్నేహితునిగా అన్యోన్యముగా జీవించెను.

అట్టి కృప పరిశుద్ధాత్ముడు మనకు దయచేయును గాకా ఆమేన్.

-సహో. వి. వి.చందర్

# శతాధిపతి

ప్రియమైన సిలువ నీడ పాఠకులకు పరిశుద్ధుడైన యేసుప్రభువు నామమున శుభములు తెలియపరచుచున్నాను. ప్రభువు మిమ్ములను మీ కుటంబాలను మెండుగా ఆశీర్వదించగలరని సంతోషము, సమృద్ధి, సమాధానము, ఆరోగ్యము మీ గృహములకు, హృదయమునకు శరీరమునకు మెండుగా కలగాలని దేవుని ప్రార్థిస్తున్నాను. ఈ శీర్షికలో ఒకనిని గురించి అతనకు కలిగినటువంటి ఆత్మీయతను గురించి ధ్యానించుదాము. ఇది ఒక శతాధిపతి గురించినటువంటి కథ. ఈ శతాధిపతి కపెర్నహోములో నివసించే వాడు. అనేకమంది దాసులు పనివారు ఆయన సమక్షములో పనిచేసేవారు. ఎంతోమంది సైనికులు ఆయన క్రింద తర్ఫీదు పొందేవారు. ఈయన ఎంతో నీతిమంతుడు, దేవుని యెడల భయభక్తులు కలిగినటుంటి వాడు అని వాక్యము ద్వారా తెలుసుకొనుచున్నాము. ఈయన యూదుల కొరకు ఒక సమాజ మందిరమును కూడా కట్టినట్టుగా వాక్యము ద్వారా మనకు తెలుస్తున్నది.

ఒక సమయములో ఈ శతాధిపతి వద్ద ఉన్న దాసులలో ఒక దాసుడు అనగా ఈ శతాధిపతికే ప్రియుడు అయినటువంటి దాసుడు అస్వస్థతకు గురయ్యాడు. అస్వస్థత ఎంత తీవ్రంగా ఉందంటే ఆ దాసుడు ఇంకా బ్రతకడు అని తెలిసిపోయింది. అయితే ఇక్కడ మనం గమనించవలసినటువంటి విషయం ఏమిటి అంటే ఈ దాసుడు శతాధిపతికి ప్రియుడైనటువంటివాడు, శతాధిపతి ఈ దాసుని ఎంతగానో ప్రేమించినట్టుగా మనము చూస్తున్నాము. బహుశా ఇతని అనారోగ్యమును దూరం చేయడానికి శతాధిపతి అన్ని విధాలుగా ప్రయత్నించి ఉండి ఉండవచ్చు. కానీ దాని వలన ఏమి లాభము కలగలేదు. యేసుప్రభువుల వారి గురించి విని ఉన్నాడు. ప్రభువు యొక్క శక్తి ఆయన చేసిన ఆశ్చర్య కార్యములను, రోగులను స్వస్థపరచడం, దెయ్యాలను వెళ్లగొట్టడం, చనిపోయిన వారిని లేపడం, అనేకమైన అస్వస్థతలకు గురైనటువంటి వారిని స్వస్థపరచడం.

ప్రభువును దర్శించి తన దాసుని యొక్క స్వస్థతను దూరం చేయమని వేడుకోవాలి అని నిర్ణయించుకున్నాడు. ఇక్కడ శతాధిపతి ఒక దాసుని ఇంతగా ప్రేమించడం చూస్తుంటే ఎంతో ఆశ్చర్యంగా ఉంటుంది. అది కూడా ఆ దాసుడు చనిపోయేంత స్వస్థత కలిగినప్పుడు ఆ దాసుని వదిలిపెట్టకుండా ఎలా అయినా సరే వాని రక్షించుకోవాలి, వాడు చనిపోకూడదు అని హృదయములో

గట్టిగా అనుకొని ఆలోచించుకొని వానికి స్వస్థత ఎలా అయినా కలిగేటట్టు చూడాలని అని నిర్ణయించుకున్నాడు. ఈ శతాధిపతికి ఉన్న ప్రేమను చూస్తే యేసు ప్రభువులవారు మనకు చెప్పినటువంటి మంచి సమరయుడు కథ గుర్తుకు వస్తుంది. ధర్మశాస్త్రములో రాయబడి నటువంటి నీ పొరుగు వారిని ప్రేమించు అనే ఆజ్ఞను ఖచ్చితంగా పాటిస్తున్నట్టుగా మనము చూడగలము.

ప్రియమైన దేవుని బిడ్డలారా ఈ శతాధిపతి ధర్మశాస్త్రములో రాయబడినటువంటి ఆజ్ఞలను పాటిస్తున్నట్టుగా మనము చూడగలము తన దాసుని ప్రేమించి అతడు స్వస్థత పొందాలని మరణము నుండి తప్పించబడాలని ప్రభువు వద్ద వేడుకొనవలెనని ఆలోచన కలిగి ఉన్నాడు. పరిశుద్ధ గ్రంథములో ధర్మశాస్త్రములో మనము ఇవ్వబడినటువంటి ఆజ్ఞలలో పొరుగువాని ప్రేమించాలని రాయబడి నటువంటి ఆజ్ఞ ఒకటి ప్రియమైన దేవుని బిడ్డలారా ఎలా అయితే శతాధిపతి తన దాసుడు చనిపోకూడదని స్వస్థత పొందాలని ఆలోచన కలిగిఉన్నాడో ఆ విధంగానే మన ప్రియమైన తండ్రి దేవాదిదేవుడు, యెహోవా దేవుడు, మనము కూడా పాపము నుండి తప్పింపబడాలని ఒక ప్రణాళిక రచించి తన ప్రియ కుమారుడు అయినటువంటి యేసు ప్రభువును ఈ లోకములోనికి సిలువకు అప్పగించినాడు. తద్వారా మనము పాపము నుండి విడుదల పొంది మరణము నుండి తప్పింపబడి దేవుని రాజ్యములో, పరలోకరాజ్యములో నివసించుటకు నిత్యజీవము కలిగి ఉండునట్లుగా అనుగ్రహించినాడు.

ఇంత ఆలోచన కలిగిన శతాధిపతి ఇంత ప్రేమ కలిగినటువంటి శతాధిపతి యూదులకు సమాజ మందిరమును కట్టించినటువంటివాడు. యూదులలో మతాధికారుల వద్ద మంచి సాక్ష్యమును సంపాదించుకున్నటువంటి ఈయన ఆఖరికి యేసు వద్దకు వెళ్ళలేదు.

ఎందుకు అంటే ఆయన తనను తాను ఎంతో తక్కువ వానిగా చిన్న వానిగా ఎంచుకున్నాడు. ప్రభువు వద్దకు వెళ్ళి అడిగ ఒక సాయం పొందేంత అర్హత కలిగిన వాడని తనను ఎంచుకొనలేదు. కాబట్టి ఈయన పెద్దల వద్దకు వెళ్ళి అయ్యా మీరు నా తరుపున ప్రభువు దగ్గరికి వెళ్ళాలి. నేను ఎంతో హెచ్చించే స్థాయిలో ఉన్నాను అని అనుకోలేదు. యేసుప్రభువు వారే ఎంతో ఉన్నత స్థానములో ఉన్నారని ఈయన ఆలోచించి ఆయన స్థాయికి శతాధిపతి ఏ మాత్రము సరితూగనని, ఏదైనా అడగడం కూడా సరికాదని ఆలోచించి యూదుల పెద్దలను యేసు నొద్దకు పంపించినాడు. అది కూడా ఈ విషయం అంతా వారికి తెలియజేసి వారిని వేడుకొని ప్రభువు వద్దకు పంపినట్టుగా మనము వాక్యము ద్వారా చూస్తున్నాము. ఈ శతాధిపతికి ఉన్నటువంటి తగ్గింపు ఎంత

మంచి లక్షణమో మనకు అర్థమవుతుంది. తనను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును అను వాక్యము మనకు తెలుసు. ఈ శతాధిపతికి ఇంత తగ్గింపు గుణము ఉన్నది కాబట్టే ఇంత ఉన్నత స్థాయికి ఎదిగినాడేమో. అందుకే దేవుడు ఆయనను అంత ఉన్నత స్థాయికి ఉండులాగున ఆశీర్వదించాడు. ఈయన సమాజ మందిరము కట్టినట్టుగా మనకు వాక్యము ద్వారా తెలుసు. దీనిని బట్టి ఈయనకు దేవుని యెడల కాని దేవుని బిడ్డల యెడల కానీ ఎంతో ప్రేమ ఉన్నట్టుగా చూస్తున్నాము. అంతేకాదు సత్క్రియలు చేయడములో అతను ఎంతో ఇష్టం కలిగి ఉన్నాడని కూడా తెలుస్తుంది. దేవుడు మనలను ఆశీర్వదించి అప్పుడు మనము మన ఇళ్ళు, సంపద ఆస్తులు, పొలాలు పెంచుకోవాలని ఆలోచన కలిగి ఉంటాము. కానీ దేవుని కొరకు ఆయన సంఘము కొరకు కూడా ఏదో ఒకటి చేయాలని అటువంటి ఆలోచన తపన దాహము మనలో ఎప్పుడూ ఉండాలి.

దేవుని రాజ్యానికి వారసులుగా నిర్ణయింపబడిన టువంటి మనము దేవుని కొరకు ఆయన రాజ్యము కొరకు ఈ లోకములో పాటుపడాలి. ఆయన కొరకు సంఘాలను స్థాపించడానికి శిష్యులను తయారుచేయడానికి సరిపడా వనరులను మనము సమకూర్చుకోవాలి. ఆ పనిలో ఉన్నటువంటి వారిని మనము ప్రోత్సహించాలి. దేవుని ఆశీర్వాదము ఇటువంటి పనులలో ఉంటుంది. మనము ఎంత ఆయన కొరకు మన సమయమును మన ధనమును వెచ్చిస్తే అంత ఆయన మనలను ఆశీర్వదిస్తాడు.

ధనవంతులు దేవుని రాజ్యములో చేరడము దుర్లభమని యేసుప్రభువు చెప్పినటువంటి వాక్యము మనకు తెలుసు. ఆ వాక్యానుసారంగా మనం ఈ లోకములో ధనమును సమకూర్చుకోవడం కంటే దేవుని పని కొరకు మన యొక్క ధనమును వెచ్చించడము ఎంతో మేలు. అలా అని దేవుడు మీకు ఈ లోకములో ఆశీర్వాదము ఇవ్వడు అని కాదు. దేవుని కొరకు పాటుపడిన ప్రతి ఒక్కరిని దేవుడు ఈ లోకములో కూడా ఎంతగానో ఆశీర్వదించడం మనము చూస్తునే ఉంటారు. అటువంటి సమస్యలు ఎన్నో చదువుతూనే ఉంటాము మన చుట్టూ ఉన్న వాళ్ళను చూస్తే మనకు అర్థమవుతుంది. కొన్ని సార్లు మనం కూడా దేవుని యొక్క ఆశీర్వాదం రుచి చూచి ఉంటాము.

శతాధిపతి విషయానికి వస్తే ఇతను ధనవంతుడు అధికారము గలవాడు. ఇతని కింద అనేక మంది పనిచేస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యముగా ఇతను అన్యుడు. ప్రభువు భూమి మీద ఉన్నప్పుడు అధికారము యూదా రాజు ఇశ్రాయేలు రాజు గాని అధికారములో లేరు. ఆ సమయములో ఆ కాలములో రోమా ప్రభుత్వము రోమీయుల చక్రవర్తి కైసరు

పరిపాలన జరుగుతుంది. సైన్యము అంతా కూడా రోమీయులుతో నిండి ఉంది ఈ శతాధిపతి కూడా రోమీయుడు అన్యుడు. అయినా కూడా ఎంత ఆత్మీయమైన జీవితమును కలిగి ఉన్నాడో గమనించండి. ధనవంతుడైన కూడా ఎంత ఆత్మీయమైన జీవితాన్ని కలిగి ఉన్నాడో గమనించండి. అధికారం కలిగి ఉన్నా కూడా ఎంతో తగ్గింపు గుణము కలిగిఉన్నాడో గమనించండి.

కానీ శతాధిపతి ఎమంటున్నాడో చూడండి. అయ్యా నేను నీ దగ్గరకి రాకుండ ఉండటానికి నా అధికారము కారణం కాదు. అలాగే నేను నిన్ను నా వద్దకు రమ్మని చెప్పలేదు, అడగలేదు, నేను నిన్ను అడిగింది ఏమిటి అంటే నువ్వు నా దాసుని స్వస్థపరచు వాడు చనిపోకుండా వాడిని జీవింపచేయి అని అడిగాను. అది కూడా నీకు పరిచయం అయినటువంటి నీ యూదా పెద్దలతోటి సమాచారము పంపించాను. ఎందుకంటే నీవు మా ఇంటికి రావడానికి నాకు అంత అర్హత లేదు. నేను నిన్ను నా ఇంటికి పిలిపించేంత అధికారం నాకు లేదు. నేను ఒక శతాధిపతిని నా కింద అనేక మంది సైనికులు ఉన్నారు.

వారు నేను ఏమి చేప్తె అది చేస్తారు. అలాగే నీవు కూడా ఒక అధికారివి ఒక ప్రవక్తవి దేవుని కుమారుడవని నమ్మి నిన్ను ఈ కార్యమును చేయమని విన్నవించు కుంటున్నాను. అంతేగాని నీవు నా ఇంటికి రావాల్సిన పని ఏ మాత్రము లేదు. నేను నీ వద్దకు రావడానికి అర్హత లేనటువంటి వాడను కాబట్టి ప్రభువా నా దాసుని స్వస్థత పరిస్తే చాలు ఈ విధమైనటువంటి మాటలు శతాధిపతి నోటినుంచి మనము వింటుంటే ఎంత బావుంది అంత అధికారములో ఉండి ప్రభుత్వం, వారిదైన ఈయన అధిపతి అయినా ధనవంతుడై యుండి సమాజంలో ఎంతో పలుకబడి ఉండి గౌరవం ఉన్నటువంటి ఇతను యేసుప్రభువును ఇంతగా గౌరవించడం ఎంత బాగుందో.

ప్రియమైన దేవుని పిల్లలారా బిడ్డలారా దేవాది దేవుడు తన కుమారుడైన యేసు ప్రభువును మన కొరకు ఈ లోకానికి పంపించాడు. మనము మన పాపము నుండి మన పాప దాసత్వమునుండి విడిపించడానికి పంపబడ్డాడు. ఏ విధంగా శతాధిపతి తన దాసుని కొరకు ప్రభువును వేడుకున్నాడో. ప్రభువు మన కొరకు దేవుని సన్నిధిలో ప్రతిరోజు విన్నపములను విన్నవించుకుంటున్నారు. మనము రక్షణ పొందాలని మరణం నుండి పాపము నుండి స్వస్థపరచబడాలని ఆయన మన కొరకు సిలువ యాగాన్ని పూర్తిచేసి తిరిగి పునరుద్ధానుడై తండ్రి వద్దకు ఆయన వెళ్ళినాడు.

ప్రియమైన దేవుని బిడ్డలారా శతాధిపతికి కలిగిన ప్రేమను తగ్గింపు గుణాన్ని మనము కలిగి ఉండాలి. సత్కార్యములు జరిగించు టకు ఆయనకు కలిగినటువంటి ఆసక్తి

సమాజ మందిరమును కట్టడానికి అతను వెచ్చించినటువంటి ధనము సమాజములో అతను కలిగినటువంటి సాక్ష్యము అన్నిటికంటే మించి చనిపోయే తన దాసుని కూడా రక్షించగల శక్తి కలిగినటువంటి వాడు ప్రభువు అని ప్రభువు శక్తిని ఆయన బలమును ఆశ్చర్యకరమైన కార్యములను జరిగించేటువంటి ఆయన నామమును గురించి ఎటువంటి అవగాహన కలిగి ఉండడం ఇవన్నీ కూడా మనము చూసి నేర్చుకోవలసిన విషయాలు ఇటువంటి విషయాలను తెలుసుకోవడం ఎంతైనా ఆశీర్వాదం. అటువంటి జీవితాన్ని మనమందరము కలిగి ఉండాలని దేవుని ప్రార్థిద్దాం. మీకు మీ కుటుంబాలకు దేవుని కృప ఆయన ఆశీర్వాదము, సమాధానం సమృద్ధి సంతోషం కలుగునట్లు దేవుని ప్రార్థిస్తున్నాము.


# ఐనోను ప్రార్థనా మందిరము

**తెలుగు ఆరాధన సమయము :**

**ప్రతి ఆదివారము ఉ॥ గం॥10.00 నుండి మ॥ గం॥ 12.30 వరకు**

**ఆరాధన నడిపించువారు :**

**ఫస్ట్ పాస్టర్ వేజండ్ల నాగేశ్వరరావు గారు**

**ప్రార్థన అవసరతల కొరకు**

**సెల్ : 9494949199 కి కాల్ చేయవచ్చును.**

whatsapp number 9494949199 truevine ministries group

**లో సభ్యులుగా చేరండి**

**సిలువ నీడ పత్రిక** Online **లో చదువుటకు** www.aenonchurch.org login **అవ్వండి**

**ప్రియ చదువరీ ఈ శీర్షికలో మీకు ఆధ్యాత్మికంగా ఉపయోగపడిన సందేశము గూర్చి మీరు మాతో పంచుకోదలచిన యెడల ఈ క్రింది చిరునామకు పంపగలరు మీరు ఈమెయిల్ చేయదలచిన యెడల** tvmhyd@gmail.com **కి చేయగలరు.**

---

**ప్లాట్ నెం. 469, సెక్రటేరియేట్ హిల్స్(డా. వై.ఎస్.ఆర్. ఎన్‌క్లేవ్)కాలనీ, నేక్‌నామ్‌పూర్, పుప్పాలగూడ, రాజేందర్‌నగర్ మండలం, హైదరాబాద్-500 089. తెలంగాణ రాష్ట్రము**

# బైబిల్ క్విజ్

**ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము**

ప్రశ్నలు సమకూర్చినవారు - **సహోదరి మమత, సహోదరుడు గౌతమ్**


1. గెర్షోము అనే పేరుకు అర్థం ఏమిటి?
2. నేను ఉన్నవాడను అనువాడనైయున్నానని దేవుడు ఎవరితో చెప్పెను
3. ఏశావు ప్రథమ కుమారుని పేరు ఏమిటి
4. వీరిలో సమూయేలు తల్లిదండ్రుల పేర్లేమిటి?
5. మగవాడైన యెడల వాని చంపుడి ఆడదైన యెడల బ్రతుకనియ్యుడని ఏ మంత్రసానులతో ఫరో చెప్పెను?
6. ఏ పర్వతముపై అగ్ని వలన పొద మండుచుండెను గాని పొద కాలిపోలేదు?
7. యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము ఏది?
8. యోబు ఏ దేశమునకు చెందినవాడు?
9. హిందూదేశమును ఏలిన రాజు ఎవరు?
10. ఔషదజ్ఞాని ఎవరు?
11. పారసీక దేశపు రాజు ఎవరు?
12. ఉజ్జీయా కుమారుడి పేరేమిటి?
13. నపుంసకుల చేత ఇవ్వబడిన రాజాజ్ఞను తిరస్కరించిన రాణి ఎవరు?
14 మందిరమునకు సొలొమోను నిలువబెట్టించిన రెండు స్థంభముల పేర్లేమిటి?
15. యేసు యూదయ నుండి గలలీయకు వచ్చి చేసిన సూచక క్రియ ఏమటి?
16. కాలేబు ఏ గోత్రమునకు చెందిన వాడు?
17. ఆడవిలేడియంత తేలికగా పరుగెత్తగలవాడు ఎవరు?
18. బోకీము అనగా అర్థము ఏమిటి?
19. అందరికంటే ఎక్కువగా దేవుని యెదుట భయభక్తులుగలవాడు ఎవరు?
20. నెబుకద్నెజరు యూదా వారిని చెరపట్టుకొనిపోయినప్పుడు యూదులను పాలించిన రాజు ఎవరు?
21. బబులోను రాజు ఎవరు?

## గత సంచిక జవాబులు

| | | | |
|---|---|---|---|
| **1. యాకోబు** | **6. యెషయ** | **11. మోషే** | **16. లేయా** |
| **2. మోషే** | **7. యె హెజ్కేలు** | **12. హేరోదు** | **17. సొలోమోను** |
| **3. స్తెఫను** | **8. యోహాను పద్మాసుద్వీపం** | **13. బెహర్శిబా** | **18. దావీదు** |
| **4. పౌలు** | **9. ఫరో బలహీనమైన ఆవు** | **14. హోము** | **19. హేరోదు కుమార్తె** |
| **5. పేతురు, యోహాను, యాకోబు** | **10. షిఫ్రా మరియు పూయా** | **15. రూబేను,** | **20. అగపురాజు** |

**జవాబులు ఈక్రింది చిరునామాకు పంపగలరు సరియైన జవాబులు వ్రాసిన వారి పేర్లు వచ్చే సంచికలో ప్రచురింపబడును.**

**చిరునామా : ప్లాట్ నెం. 469, డా. వై.ఎస్.ఆర్ ఎన్‌క్లేవ్ కాలనీ, నేక్‌నామ్‌పూర్, పుప్పాలగూడ, రాజేందర్‌నగర్ మండల్, హైదరాబాదు - 500 089, తెలంగాణ రాష్ట్రము**




ఈ పుస్తకము కావాల్సినవారు ఈ నెంబర్‌కు సంప్రదించవలెను
సెల్ : 9701414332



రెవ. డా॥ వీరబత్తుల రాజు గారు

# పాత బావులను తిరిగి తవ్వుట

పరిచయము అవసరములేని రెవ. డా॥ వీరబత్తుల రాజు గారు రచించిన సంగ్రహించిన ఈ వాక్యోపదేశములను సిలువ నీడ పాఠకుల కొరకు ఈ చిన్న పరిచయం ద్వారా మీ ఆత్మీయ జీవితములకు ప్రోత్సాహకరముగా ఉండునట్లు దేవుడు మిమ్మును ఆశీర్వాదించునుగాక. డా॥ వి. రాజుగారు సంఘకాపరిగా, ఎన్నో ప్రసంగాలను ప్రసంగించారు. ఎంతో మందిని ఆత్మీయముగా నడిపించారు. రచయితగా అనువాధకులుగా ఎన్నో ఆంగ్ల క్రైస్తవ పుస్తకాలను అనువాదించారు. పాష్టరు గారు వ్రాసిన ఈ పుస్తకము “పాత బావులను తిరిగి తవ్వుట” ఆత్మీయముగా అనేక మందికి ఉపయోగపడునట్లుగా మీకు అందించుటకు ప్రచురము చేయడమైనది. ఈ పుస్తకమును అందరు చదివి ఆత్మీయ మేలులు పొందగలరని ఆశీస్తు...

గౌరవ సంపాదకులు
రెవ. డా॥ వి. నాగేశ్వరరావు
ఐనోను ప్రార్థనా మందిరము

బైబిల్ వృక్షాలు

# అక్షోట వృక్షము

ఈ వృక్షము పేరు పరిశుద్ధ గ్రంథములో ఒక్కసారె వ్రాయబడి ఉన్నది. కానీ ఈ వృక్షముకు ఉన్న మరో పేరు లేక అంతకు ముందు వాడుకలో ఉన్న పేరు సాలు అనే పేరు కూడా చూడగలము. ఈ చెట్టుతోపాటు, చినారు, జంగి చెట్ల చువ్వలను తెల్లచారలు కనబడునట్లు అక్కడక్కడ వాటి తొక్కలు ఒలిచి మందలు నీళ్ళు త్రాగవచ్చినప్పుడు అవి చూలు కట్టుటకు, యాకోబు తాను ఒలిచిన చువ్వలను మందలు త్రాగుటకు వచ్చు కాలువలోను నీళ్ళగాళ్ళలోను వాటియెదుట పెట్టినాడు. (ఆది.కా. 30)

అష్షూరీయులును, లెబనోను దేవదారు వృక్షమైనట్టుండిరి అని యెహెజ్కేలు ప్రవక్త వ్రాసిన భాగములో లెబానోను వృక్షము అష్షూరీయులును వారిని పోల్చినప్పుడు అక్షోట వృక్షముతో పోల్చినట్టు చూడగలము. (యెహెజ్కేలు 31)

ఐనోను ప్రార్థనా మందిరము

ప్లాట్ నెం. 469, సెక్రటేరియట్ హిల్స్, (డా. వై.ఎస్.ఆర్. ఎన్క్లేవ్ కాలనీ), నేక్నామ్పూర్, పుప్పాలగూడ, రాజేందర్నగర్ మండలం, హైదరాబాద్-500 089. తెలంగాణ రాష్ట్రము. ఇండియా